నిఖార్సయిన వార్తల నిజరూపం

# నేటిధాత్రి ®

TELUGU DAILY

20 YEARS ANNIVERSARY
వసంతాల అక్షరోద్యమం

20 YEARS ANNIVERSARY నేటిధాత్రి

20 ఏళ్ల వసంతం

మన నేటిధాత్రి వార్త దినపత్రిక అక్షర ప్రయాణం మొదలు పెట్టి 19 ఏళ్లు పూర్తి చేసుకొని
20 వసంతంలో అడుగిడిన శుభ సందర్భాన పాఠకులకు,ప్రకటన కర్తలకు,
శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు మీ ఆదరాభిమానాలు ఇలాగే
కొనసాగాలని కోరుకుంటూ...మీ కట్టా రాఘవేంద్రరావు-ఎడిటర్

Tuesday 16-04-2024 Pages :14 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES Vol: 20 Issue: 15 Rs 6.00

# Corruption Network In Medical Department Episode-1






Chief Editor
Katta Raghavendra Rao
9063524196, 9908658888

# 'She' Become Corruption King in Medical Department

## 'She' is Expert In Selling The Medical Jobs

- Nobody compete with her in misappropriation of funds
- She is cleaver enough in diverting the funds
- She send's substandard medicines to hospitals
- It became usual practice abusing the employees in the name of caste.
- Only one year deputation but settled here for five years.
- She has blessings of two key personalities in previous government
- She has upper hand in misusing the medical funds.
- Corruption and cast are being turned into ornaments to her.
- Number of allegations on her in the district.
- She is doctor and her husband is contractor.
- With the help of four employees engages in funds irregularities.
- Purchased chairs and tables with the medical funds of tribal people.

2

Scan QR to hear and read this news in our Netidhatri

# Corruption Network In Medical Department Episode-1







# 'She' Become Corruption King in Medical Department



## 'She' is Expert In Selling The Medical Jobs

HYDERBAD,NETIDHATHRI:

The wide spread deep roots of corruption network in medical department in the state became like cancer with those who have been constantly accepting the bribes at the same time subjecting to harassment those who genuinely working. Even though remain in the posts to protect the lives of the people; they continue to leave the patients to their own fate. They indulge in the misappropriation of funds released by medical department. Such disappearance of funds causing for non availability of medicines which in turn creating negative impact on the health of poor people who unable to bear the cost of medicines. The corrupted people in this department becoming rich through indulging in misappropriation of funds, by keeping the poor people distance away from government medical treatments. At the same time such the wicked employees who are in higher positions, continue to abuse their subordinates causing mental agony to them. The belittle activities of those are in higher positions, the self respect of the lower cadre employees remain stake and are unable to express their raising anger compel them to remain in silence in order to protect their job on which entire their families have depended. Especially the using of abusive language belittling their cast, make them to feel uneasiness because the position of their job that became a forge flutter which preventing them to give strong reply. When we observe the reasons behind such arrogant behaviour of employees in higher positions, two main things come in to limelight. One is the support from the ruling party leaders who are in key positions and the confidence caused by it making them to feel that nobody will do anything against them is the second one. 'She' who is working in Bhadrachalam is one among such arrogant employees. It is being inner talk going among the employees of health department in the district.

She is the Medical Officer in Bhadrachalam district. At present she has been continuing as in-charge officer. Some years back she came here on deputation for one year, but since then continuing here without getting any orders for going back to her original post. There are prevailing rumours that she came here by simply paying Rs.15lakh as bribe. Since joining here she continues to behave with arbitrariness neglecting her duties. For her misusing the funds is like 'gooseberry in once hand'. This art facilitated her to continue to accumulate funds and flourishing with all round prosperity. She never hesitate to divert the funds meant for poor and posses the art of making money simply by selling the jobs. In previous occasions she collected money from three such unqualified persons and caused injustice to those who qualified. Then there were allegations that she collected Rs.3lakh each for giving appointments for those persons. In the back ground of these allegations she returned back the amount what she collected. There is information that, in the name of voluntary resignations made by those three persons, she finally removed them from their posts. There are 29 primary centres and 5 upper primary health centres are functioning in Bhadradri district. In the name of 'face branding' state government allocated Rs.47.45lakh for this district. Without calling any tender she entrusted this painting work to her husband who is a contractor. There are allegations that less quality paint was used for painting all primary and upper primary health centres in the district. This created furore among the people. In order to come out of this, it is learnt that she deposited this amount in the accounts of health officers and made payments through them to this contractor. Finally all the colours painted faded away within short period but funds went into the pockets of corrupted one. On another occasion Rs.83lakh were sanctioned by the government for the treatments for tribal people. Instead of spending for treatment purpose, purchased some chairs and benches and embezzled the amount. It is said that the entire treasury become empty with such activities.

It is also said that her behaviour with her subordinates also not in proper way. She always used to scold them in front of others that cause mental agony for them. Even she doesn't hesitate to abuse them by raising cast. Especially she treats the tribal employees with veil. With the blessings of elders in previous government she came here on deputation. Really speaking deputation comes to an end within one year. Rules won't accept to continue any employee more than one year. But with the support of those 'elders' still she has been able to continue here. It is said that even in the new government she has support of one or two leaders. This is the main reason for her continuation here. There are allegations that, she has made a 'ring' with four employees and through them she used to continue her corrupt practices. One among the employees in 'ring' with her blessings was being appointed under mercy appointment. There are allegations that he got appointment with wrong credentials. Those employees who are working under her also not left behind! They also are making their earnings in lakhs with corrupt practices at their level! Especially their acts are all in favour of private hospitals. They constantly have been making the tribal people to distance away from government treatment indirectly inciting them to move towards private hospitals. With this they will get two benefits. One is they can misappropriate the government allocated funds for hospitals and second one is indirectly making benefit to private hospitals. The new government shall act strictly against such employees. Unfortunately in recent period the allegations of corruption are coming against most of the women officers. There is a strong opinion that if women present in higher positions, corruption gets automatically eliminated. Unfortunately if we observe what has been occurring is totally against this perception. Such corrupt women officers are becoming a blemish making other fair women officers to feel humiliation. In our Indian system we treat woman as mother. A mother always works hard for her family. If such women gets higher positions entire eco system under them become purified, is the general opinion prevail in the society. It is unfortunate that because of corrupt practices of some women officers causing negative results. Now the people of Bhadradri district wants the government to start its cleansing steps from this region. They demand to recover entire amount that medical officer accumulated with corrupt practices by issuing orders to inquire on her activities.

Scan QR to hear and read this news in our Netidhatri

నిష్పక్షపాత వార్తల నిజరూపం
# నేటిధాత్రి ®
TELUGU DAILY
20 YEARS ANNIVERSARY
వసంతాల అక్షరోద్యమం

20 YEARS ANNIVERSARY నేటిధాత్రి
20 ఏళ్ల వసంతం
మన నేటిధాత్రి వార్త దినపత్రిక అక్షర ప్రయాణం మొదలు పెట్టి 19 ఏళ్లు పూర్తి చేసుకొని
20 వసంతంలో అడుగిడిన శుభ సందర్భాన పాఠకులకు,ప్రకటన కర్తలకు,
శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు మీ ఆదరాభిమానాలు ఇలాగే
కొనసాగాలని కోరుకుంటూ...మీ కట్టా రాఘవేంద్రరావు-ఎడిటర్

మంగళవారం 16-04-2024 పేజీలు : 14 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 20 సంచిక : 15 రూ॥ 6.00

# వైద్యశాఖలో "అవినీతి జలగలు"-ఎపిసోడ్-1




పూర్తి వార్త 14లో



చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేంద్రరావు
9063524196, 9908658888

# "వైద్యానికే ఆమే"..
# అవినీతిరోగం!



**సీఎం రేవంత్ గారు , వైద్యారోగ్యశాఖ మంత్రి మరియు ఖమ్మం అనుబంధ మంత్రులు మీరు చర్యలు తీసుకోవాలంటే ఈ అవినీతి అధికారిపై ఇంకా ఎన్ని పత్రికలు కథనాలు రాయాలి**

- ఉద్యోగాలు అమ్ముకోవడంలో ఆమెకు ఆమే సాటి!
- నిధుల దుర్వినియోగంలో ఆమెకు లేదు పోటీ!
- ఆరోగ్య నిధులు పక్కదారి పట్టించడంలో ఆమే మేటి!
- ఆసుపత్రులకు నాసిరకం రంగుల ఊసరవెల్లి!
- ఉద్యోగులకు కులం పేరుతో దూషించడం ఆమెకు పరిపాటి.
- ఏడాది పాటు డిప్యూటేషన్...ఐదేళ్లుగా అక్కడే తిష్ట వేసి ఉద్యోగం!
- గత ప్రభుత్వంలో ఇద్దరి ఆశీస్సులు.
- ఈ ప్రభుత్వంలో ఇద్దరి అండదండలు.
- వైద్య నిధుల దుర్వినియోగంలో ఆమెదే పైచేయి?
- అటు అవినీతి... ఇటు కుల దురంహంకారం ఆభరణాలు.
- జిల్లా వ్యాప్తంగా అనేక ఆరోపణలు.
- ఆమె డాక్టర్...భర్త కాంట్రాక్టర్!
- నలుగురు ఉద్యోగులతో కలిసి నిధులు గోల్ మాల్!
- ఆదివాసుల వైద్య నిధులతో కుర్చీలు, బల్లలు?

**కుర్చీ కదలకుండా ఉండడానికి ఆ "సూట్ కేస్ బరువు ఎంత" - ఎపిసోడ్ - 2**

నిష్పక్షపాతమైన వార్తల నిజరూపం
# నేటిధాత్రి ®
20 YEARS ANNIVERSARY
వసంతాల అక్షరోద్యమం
TELUGU DAILY



20 YEARS ANNIVERSARY నేటిధాత్రి
20 ఏళ్ల వసంతం
మన నేటిధాత్రి వార్త దినపత్రిక అక్షర ప్రయాణం మొదలు పెట్టి 19 ఏళ్లు పూర్తి చేసుకొని 20 వసంతంలో అడుగిడిన శుభ సందర్భాన పాఠకులకు,ప్రకటన కర్తలకు, శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు మీ ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని కోరుకుంటూ...మీ కట్టా రాఘవేంద్రరావు-ఎడిటర్



మంగళవారం 16-04-2024 పేజీలు : 14 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 20 సంచిక : 15 రూ॥ 6.00





## పార్లమెంటు ఎన్నికలలో కారుదే జోరు

# తెలంగాణ ప్రజా గొంతుక నేను

# కరీంనగర్‌లో నాదే విజయం



## ఎంపీగా కరీంనగర్ ప్రగతికి మార్గం వేశాను



### కరీంనగర్ లో గెలుపు నాదే అంటున్న

బీఆర్ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్‌తో నేటిధాత్రి ఎడిటర్ కట్టా రాఘవేంద్ర రావు ప్రచార విశేషాలు ఆయన మాటల్లోనే...

13లో





- తెలంగాణ కోసమే పుట్టింది బీఆర్ఎస్.
- బీఆర్ఎస్ కు తెలంగాణ ప్రయోజనాలే ముఖ్యం.
- తెలంగాణ తెచ్చిన పార్టీ బీఆర్ఎస్.
- తెలంగాణ కోసం ప్రాణాలు పణంగా పెట్టింది కేసిఆర్.
- తెలంగాణ తెచ్చి అన్నపూర్ణగా మార్చింది కేసిఆర్.
- బంగారు తెలంగాణ చేసింది కేసిఆర్.
- నాలుగు నెలల్లో తెలంగాణను ఆగం చేసింది కాంగ్రెస్.
- రూపాయి నిధులిచ్చింది లేదు.
- అరు గ్యారెంటీల పేరుతో ప్రజలను మోసం చేసింది కాంగ్రెస్.
- పచ్చగా వున్న రైతును మళ్ళీ గోసపుచ్చుకుంటున్నది కాంగ్రెస్.
- పచ్చగా కళకళలాడిన తెలంగాణను ఎడారి చేస్తోంది కాంగ్రెస్.
- బిజేపి ఎంపి. పైసా తెచ్చింది లేదు.
- పదేళ్ళలో తెలంగాణకు బీజేపీ చేసిందేమీ లేదు.
- తెలంగాణ ఉద్యమంలో వున్నది నేనే.
- కరీంనగర్‌ను అన్ని రంగాలలో అభివృద్ధి చేసింది నేనే.
- ఒక్కసారి కరీంనగర్ ప్రజలు బీజేపీని నమ్మితే ఒక్క పని చేయలేదు.
- ఎంపిగా తెలంగాణ సమస్యలు అనేకం కేంద్రం దృష్టికి తెచ్చింది నేను.
- కేంద్ర నిధుల కోసం కొట్లాడింది నేను.
- కరీంనగర్ లో ఓట్లడిగే నైతికత కాంగ్రెస్, బీజేపీలకు లేదు.
- ప్రజల్లో వారికి గుర్తింపు లేదు.
- తెలంగాణ ప్రజల గుండెలు పిండుతున్న ఆ రెండు పార్టీలకు గుణపాఠం తప్పదు.

నిష్పక్షపాత వార్తల నిజరూపం
నేటిధాత్రి ®
20 YEARS ANNIVERSARY
వసంతాల అక్షరోద్యమం
TELUGU DAILY

20 YEARS ANNIVERSARY నేటిధాత్రి
20 ఏళ్ల వసంతం
మన నేటిధాత్రి వార్త దినపత్రిక అక్షర ప్రయాణం మొదలు పెట్టి 19 ఏళ్లు పూర్తి చేసుకొని
20 వసంతంలో అడుగిడిన శుభ సందర్భాన పాఠకులకు,ప్రకటన కర్తలకు,
శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు మీ ఆదరాభిమానాలు ఇలాగే
కొనసాగాలని కోరుకుంటూ...మీ కట్టా రాఘవేంద్రరావు-ఎడిటర్

మంగళవారం 16-04-2024 పేజీలు : 14 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 20 సంచిక : 15 రూ॥ 6.00



## అనసూయమ్మ మృతి పట్ల సంతాపం
# తెలిపిన సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్, నేటిధాత్రి :
టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్ తల్లి అనసూయమ్మ మృతి పట్ల ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. సోమవారం ఉదయం హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ ఆమె కన్నుమూశారు. మధుయాష్కీకి, ఆయన కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ వారి కుటుంబానికి మనో ధైర్యం కల్పించాలని ఆ భగవంతుని ప్రార్థించారు. కాగా, మధుయాష్కిని పలువురు పరామర్శించి ఓదార్చారు.





- బీజేపీ ఏం చేసిందో చెప్పగలుగుతారా..?
- బీజేపీ నాయకులు మాటలతో మాయ చేయాలని చూస్తున్నారు..
- తులం బంగారం ఏమైందమ్మా ప్రియాంక గాంధీ..?
- రెండు లక్షల రుమాఫీ ఒక్కరికైనా అయిందా..?
- రేవంత్ రెడ్డి నీళ్లు రాకుండా అడ్డుకుంటున్నారు..
- కొడంగల్‌లో జర్నలిస్టులకు బెదిరింపు కాల్స్ వస్తున్నాయట.. ఇది దురదృష్టకరం :

## నిప్పులు చెరిగిన ఎమ్మెల్యే హరీశ్‌రావు

# చిత్రపటాలు పంచడమేనా..
# బీజేపీ చేసే పని..?

కొడంగల్, నేటిధాత్రి :
కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వంపై సిద్దిపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. బీజేపోళ్లకు చెప్పుకోవడానికి పథకాలు లేవు కనుక చిత్రపటాలు, క్యాలెండర్లు, బ్యాగులు చీరలు పంచుతున్నారు. ఇదేనా బీజేపీ చేసే పని..? అని హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. కొడంగల్‌లో ఏర్పాటు చేసిన మహబూబ్‌నగర్ పార్లమెంట్ విస్తృత స్థాయి సమావేశంలో హరీశ్‌రావు పాల్గొని ప్రసంగించారు.
గెలిచినా.. ఓడినా ప్రజల మధ్య ఉండే పార్టీ బీఆర్ఎస్ పార్టీ. ఓడిపోతే ప్రధాన ప్రతిపక్షంగా కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలుకు పోరాడుతున్నాం. ప్రజల మధ్యలోనే ఉంటాం. ప్రజల కోసం పని చేసే పార్టీ బీఆర్ఎస్. ఈ ఎన్నికల్లో ఆలోచించాలి. కాంగ్రెస్, బీజేపీ ఓట్లు వేయమని అడుగుతున్నారు. పదేండ్ల బీజేపీ, పదేండ్ల బీఆర్ఎస్ పాలన చూశారు. బీఆర్ఎస్ ఏం చేసింది అని అడిగితే 100 స్కీమ్‌లు చెప్తారు. రైతుబంధు, రైతుబీమా, కేసీఆర్ కిట్, ఆసరా పెన్షన్లు, కల్యాణలక్ష్మి.. ఇలా వంద పథకాల పేర్లు మీరు చెప్పగలుగుతారు అని హరీశ్‌రావు తెలిపారు.

### మరి బీజేపీ ఏం చేసిందో చెప్పగలుగుతారా..?

మరి బీజేపీ ఏం చేసిందో చెప్పగలుగు తారా..? ప్రచారానికి గ్రామాల్లోకి వచ్చే బీజేపీ నాయకులకు నిలదీయండి. దళితులకు, గిరిజనులకు, రైతులకు, పేదలకు మంచి పని

8 లో





## పెద్దపల్లిలో పెద్ద మెజారిటీతో గెలుస్తున్నం
### వరంగల్‌లో వంద శాతం విజయం మనదే : కేటీఆర్

హైదరాబాద్, నేటిధాత్రి :
వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఇటు కాంగ్రెస్‌కు.. అటు బీజేపీకి రాష్ట్రంలో ఒకేసారి ఎదురుదెబ్బ తగలబోతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. వరంగల్‌తో పాటు పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ముఖ్య నేతలతో ఆయన విడివిడిగా సమావేశం నిర్వహించారు. వరంగల్‌లో చివరి క్షణంలో కడియం శ్రీహరి కుటుంబం పార్టీకి

8 లో





# ఆరు గ్యారెంటీలపై సమాధానం ఇవ్వండి

- రైతులకు ఇచ్చిన హామీల సంగతి ఏమయ్యింది
- బీజేపీ రైతు దీక్షలో కిషన్ రెడ్డి ప్రశ్నలు

హైదరాబాద్, నేటిధాత్రి :
భారాస హయాంలో రైతులకు అన్నివిధాలుగా అన్యాయం జరిగిందని కేంద్ర మంత్రి, తెలంగాణ భాజపా అధ్యక్షుడు కిషన్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్నదాతలను నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. హైదరాబాద్ బిజెపి కార్యాలయంలో నిర్వహించిన రైతు దీక్షలో ఆయన మాట్లాడారు. బిఆర్ఎస్‌కు ఓటేస్తే మురికిలో వేసినట్టేనని బిజెపి తెలంగాణ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. బిజెపి రాష్ట్ర కార్యాలయంలో కిషన్ రెడ్డి రైతు దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడారు. రైతులకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ దీక్ష చేపట్టామన్నారు. రైతులకు రూ. 2 లక్షల

8 లో

## ఇది సీబీఐ కస్టడీ కాదు..
# బీజేపీ కస్టడీ
ఎమ్మెల్సీ కవిత



8 లో

## రైతులకు భరోసా కల్పించడంలో
# ప్రభుత్వం విఫలం



యాదాద్రి భువనగిరి, నేటిధాత్రి :
రాష్ట్రంలో రైతులకు భరోసా, ప్రజలకు భద్రత కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి

8 లో

## ఏసీబీ వలలో అవినీతి తిమింగలాలు
### లంచం తీసుకుంటూ పట్టుబడిన అధికారులు



హైదరాబాద్, నేటిధాత్రి :
లంచం తీసుకుంటూ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో పలువురు అధికారులు ఏసీబీకి పట్టుబడ్డారు.

8 లో

## ఎండిన పంటలను చూసేది లేదు..
# రైతులకు భరోసా ఇచ్చేది లేదు
### మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

హైదరాబాద్, నేటిధాత్రి :
సాగు నీరులేక పంటలు ఎండిపోతున్నా కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి విమర్శించారు. హస్తం పార్టీ నేతలు పాలనను గాలికి వదిలేశారని విమర్శించారు. కేసీఆర్‌ను బద్నాం చేసేందుకు ఆ పార్టీ ప్రయత్నిస్తున్నదని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇచ్చిన హామీ మేరకు పంటకు బోనస్ ఇస్తారో లేదో చెప్పాలన్నారు. తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు.



8 లో

## కీలక హెచ్చరికలు జారీ చేసిన వాతావరణశాఖ.!



నేటిధాత్రి, డెస్క్ :
తెలంగాణలో ఎండలు మండుతున్నాయి. మొన్నటి వరకు వాతావరణం కాస్త చల్లబడడంతో జనం ఊరటనిచ్చినట్లయ్యింది. ఆదివారం నుంచి ఎండలు మళ్లీ పెరిగాయి. ఈ క్రమంలోనే వాతావరణశాఖ కీలక హెచ్చరికలు చేసింది. రాగల నాలుగు రోజుల్లో ఎండలు రెండు నుంచి మూడు డిగ్రీలు పెరిగే అవకాశం ఉందని పేర్కొంది. పలు జిల్లాల్లో వడగాలులు వీస్తాయని చెప్పింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది.

నేటిధాత్రి
జిల్లాల అనుబంధం
16-04-2024 మంగళవారం

# గ్రామాల సమీపంలో అడవి దున్నలు



**గంగారం, నేటిధాత్రి:**
మహబూబాబాద్ జిల్లా గంగారం మండలం పెద్దఎల్లాపురం, మర్రిగూడెం గ్రామాల సమీపంలో అడవి దున్నల మంద వచ్చి మేత మేస్తున్నాయి అది చూసిన బాటసారులు భయందోళన చెందారు గిరిజన రైతులు.. ప్రయాణికులు దారి వెంట వెళ్లడనికి భయపడుతున్నారు

# ఆశీర్వదించండి అండగా ఉంటా

- కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి.
- షాద్ నగర్ పట్టణ, ఫరూఖ్ నగర్ కాంగ్రెస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం.
- వంశీచంద్ రెడ్డి గెలుపుకై కార్యకర్తలు సన్నిద్ధం కావాలి.
- ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి.



**మహబూబ్ నగర్ జిల్లా, నేటిధాత్రి:**
పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు ఆశీర్వదిస్తే అండగా నిలబడతానని మహబూబ్ నగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి అన్నారు. వంశి చంద్ రెడ్డి గెలుపే లక్ష్యంగా సోమవారం పట్టణ కేంద్రంలో ఫరూఖ్ నగర్ మండలం, షాద్ నగర్ పట్టణ కార్యకర్తల సమావేశాన్ని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మహబూబ్ నగర్ పార్లమెంట్ కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి,



మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి,మాజీ జడ్పీటీసీ శ్యామ్ సుంధర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తల అభిప్రాయం మేరకే కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నన్ను ఎంపీ అభ్యర్థిగా ఎన్నిక చేసిందని గెలిపించే బాధ్యత మీదే అన్నారు. నేను ఏ పదవిలో ఉన్న మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి మీ కష్టాల్లో పాలు పంచుకుంటాను అన్నారు. రాష్ట్రంలో మన ప్రజా ప్రభుత్వం ఉన్నదని, కేంద్రంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసుకొని రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ తొమ్మిదన్నరేండ్ల పాలనలో ఇచ్చిన హామీలను అమలు చేయని బిఆర్ఎస్ కు కాంగ్రెస్ ను ప్రశ్నించే నైతిక హక్కు లేదనీ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఐదు గ్యారంటీలను అమలు చేసి నిబద్ధత చాటుకున్నదని ఎమ్మెల్యే అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చుకున్నట్లుగానే, కేంద్రంలో అధికారంలో తెచ్చుకుంటేనే బిజెపి చేతిలో నిర్వీర్యమైన ఈ దేశాన్ని కాపాడుకునేందుకు, ప్రజలకు మంచి చేసేందుకు అవకాశం ఉంటుందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రజలకు వివరించారు. మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ షాద్ నగర్ నుండి ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ కి రెండింతలు మెజార్టీ ఇవ్వడం కొరకు కార్యకర్తలు సన్నద్ధమన్నారు. దాంట్లో ఎలాంటి అతిశయం లేదని అన్నారు. కార్యకర్తలు అందరూ గ్రామాల్లో ఒక సైనికుల్లా పనిచేసి ఇటు రాష్ట్రంలో అటు కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తెస్తే ప్రతి పని, ప్రతి పథకం కూడా అమలవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి, జడ్పిటిసి వెంకటరామిరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ విశ్వం, చెంది తిరుపతి రెడ్డి, రఘు, పిసిసి సభ్యులు మొహమ్మద్ అలీఖాన్ బాబర్, మాజీ జెడ్పిటిసి కందివనం సూర్య ప్రకాష్, ఎంపిటిసిలు మాజీ సర్పంచులు వివిధ విభాగాల బాధ్యులు, మండల, పట్టణ నాయకులు పాల్గొన్నారు..

# చట్టాలను ఉల్లంఘించిన
## జిల్లా పంచాయతీ అధికారులపై చర్యలు తీసుకోండి

- ♦జిల్లా కలెక్టర్ కు చుక్క గంగారెడ్డి పిర్యాదు!!
- ♦చట్టాలను, కమీషన్ తీర్పులను లెక్క చేయని జిల్లా పంచాయతీ అధికారులు!!!
- ♦విధుల్లోనూ లనిర్లక్ష్యం - అదనపు కలెక్టర్ ఆదేశాలు సైతం బే ఖాతర్!!!
- ♦ప్రత్యర్థులతో పంచాయతీ అధికారుల కుమ్మక్కు - అవినీతిపై అనుమానాలు.?!!
- ♦ఉద్దేశ్య పూర్వకంగానే సమాచారం ఇవ్వడం లేదని ఆరోపణ!!



**జగిత్యాల, నేటిధాత్రి:**
చట్టాలను ఉల్లంఘించి, అదనపు కలెక్టర్ ఆదేశాలను సైతం బే ఖాతర్ చేసి, పాలనలో పారదర్శకంగా లేని జిల్లా పంచాయతీ అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ ప్రముఖ ఉద్యమకారుడు, తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు, సీనియర్ జర్నలిస్ట్ అయిన చుక్క గంగారెడ్డి సోమవారం జగిత్యాల జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేఖరులతో మాట్లాడారు. జగిత్యాల జిల్లా పంచాయతీ కార్యాలయంలోని అధికారులు చట్టాలను, కమీషన్ తీర్పులను, జిల్లా అదనపు కలెక్టర్ ఆదేశాలను సైతం లెక్కచేయడం లేదని ఆరోపించారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తూ, ప్రత్యర్థులతో కుమ్మక్కై కావాలనే ఉద్దేశ్య పూర్వకంగా వ్యవహరించి సమాచారం కూడా ఇవ్వక పోవడం బాధాకరం అన్నారు. గత నాలుగేండ్ల నుండి అనేక సమాచార హక్కు చట్టం దరఖాస్తులు, అప్పీళ్ళు జిల్లా కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయాలలో పెండింగ్ లో ఉన్నాయన్నారు. తేది: 13-09-2023న జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి జారీ చేయబడిన విచారణ నోటీసు లేఖ నం. ఎఫ్ 2/260/2023 తో సమాచార హక్కు చట్టం - 2005 సెక్షన్ 19 (1) ప్రకారం మొదటి అప్పీలు పై అప్పటి జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్. లత తేది: 30-09-2023 న ఇరువర్గాలతో విచారణ చేపట్టడం జరిగిందన్నారు. సమాచారం ఇవ్వడంలో విఫలమై, విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించి, చట్టాలను కూడా ఉల్లంఘించి, కావాలనే ఉద్దేశ్య పూర్వకంగా సమాచారం ఇవ్వలేదని జిల్లా పంచాయతీ అధికారులపై జిల్లా అదనపు కలెక్టర్ అదే విచారణ సమయంలో తీవ్రంగా మండి పడ్డారని చుక్క గంగారెడ్డి వివరించారు. తక్షణమే దరఖాస్తు దారుడు కోరిన పూర్తి సమాచారం తగిన ఆధారాలతో సహా అందజేయాలని ఆదేశాలు కూడా జారీ చేశారని ఆయన తెలిపారు. అప్పటి నుండి అనగా గత ఆరు నెలల నుండి తాను అనేక సార్లు సంబంధిత అధికారులతో పాటు, జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కూడా తాను కోరిన సమాచారం ఇవ్వాలని సంప్రదించడం జరిగిందన్నారు. అయినా నేటికీ తాను కోరిన సమాచారం అందజేయడంలో పంచాయతీ అధికారులు, ఇప్పించడంలో జిల్లా కలెక్టర్ కార్యాలయ అధికారులు పూర్తిగా విఫలం అయ్యారని ఆరోపించారు. తాను పిర్యాదు చేసిన ప్రత్యర్తులతో జిల్లా పంచాయతీ అధికారులు కుమ్మక్కై, అవినీతికి పాల్పడి ఇలా చేసి ఉంటారని ఆయన పలు అనుమానాలను కూడా వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి చట్టాలను ఉల్లంగించి, కావాలనే ఉద్దేశ్య పూర్వకంగా సమాచారం ఇవ్వకుండా వ్యవహరించి, విధుల్లో కూడా నిర్లక్యం చేసి, జిల్లా అదనపు కలెక్టర్ చట్టబద్దంగా చేపట్టిన సమాచార హక్కు చట్టం దరఖాస్తుల విచారణ ఆదేశాలను సైతం భే - ఖాతర్ చేసిన జిల్లా పంచాయతీ కార్యాలయంలోని సమాచార అధికారిపై, అప్పిలేట్ అధికారిపై చట్టపరంగా తగు కఠిన చర్యలు తీసుకొని మాకు సరైన న్యాయం చేస్తూ, నేను కోరిన పూర్తి సమాచారం వెంటనే ఇప్పించాలని చుక్క గంగారెడ్డి జిల్లా కలెక్టర్ ను కోరారు

# తవక్కల్ విద్యార్థినిలను అభినందించిన చైర్మన్ అబ్దుల్ అజీజ్



**రామకృష్ణాపూర్, నేటిధాత్రి:**
రామకృష్ణాపూర్ పట్టణం లోని తవక్కల్ పాఠశాలకు చెందిన ఐదుగురు విద్యార్థినులు ఆశ్లేష, దీక్షిత,రచన,ఐశ్వర్య, శ్రీవైష్ణవి లు మయూరి ఆర్ట్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన సాంస్కృతిక పోటీలలో జాతీయస్థాయిలో మూడవ స్థానం సాధించారని, భారతదేశ గౌరవ పురస్కారానికి ఎంపికయ్యారని, ఈ నెల 8న హైదరాబాద్ లో వీరికి భారతదేశ గౌరవ పురస్కారంతో పాటు ప్రశంసా పత్రాలను సైతం అందజేశారని తవక్కల్ విద్యా సంస్థల చైర్మన్ అబ్దుల్ అజీజ్ అన్నారు. సోమవారం రామకృష్ణాపూర్ పట్టణం లోని తవక్కల్ పాఠశాలలో ఐదుగురు విద్యార్థినులను వారి తల్లిదండ్రులను తవక్కల్ విద్యా సంస్థల చైర్మెన్ అబ్దుల్ అజీజ్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ... చదువు తో పాటు సాంస్కృతిక రంగాలలో రాణిస్తున్న విద్యార్థుల కృషిని వారి తల్లితండ్రుల ప్రోత్సహాన్ని సైతం కొనియాడుతున్నానని అన్నారు. తమ పాఠశాల విద్యార్థులకు ఇంత చక్కటి తోడ్పాటునందించి వారి విజయానికి కృషి చేసిన సమీక్ష ఆర్ట్స్ అకాడమీ వారి కృషిని కూడా కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ, ఉపాధ్యాయబృందం విద్యార్థులు పాల్గొన్నారు.



# జైపూర్ మండలం నుండి కాంగ్రెస్ పార్టీ లోకి భారీ చేరికలు



**నేటిధాత్రి: జైపూర్,**
మంచిర్యాల జిల్లా జైపూర్ మండలంలోని ముదిగుంట, మిట్టపల్లి, రసూల్ పల్లి, నర్వ , టేకుమట్ల బెజ్జాల గ్రామాల నుండి నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో బిఆర్ఎస్ పార్టీని వీడి సోమవారం రోజున చెన్నూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి నివాసంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఎమ్మెల్యే వివేక్ అందరికీ కండువాలు కప్పి సాధారణంగా కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను నమ్మి ఇంతమంది పార్టీలోకి చేరడం చాలా సంతోషకరంగా ఉందని, కాంగ్రెస్ పార్టీ ప్రతి ఒక్క కార్యకర్త శ్రేయస్సు కోరుకుంటుందని, అమ్మలా ఆదరిస్తుందని, పార్టీ నియమ నిబంధనలకు కట్టుబడి ముందుకు సాగాలని, రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతంగా మారుతుందని తెలిపారు. అలాగే చెన్నూరు నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి దిశగా నడపడానికి నా సాయ శక్తుల కృషి చేస్తానని, ఎటువంటి సమస్యనైనా తమ దృష్టికి తీసుకురావాలని వీలైనంత త్వరగా పరిష్కారాన్ని చూపిస్తామని తెలియజేశారు. పార్టీలోకి చేరిన నూతన కార్యకర్తలకు నాయకులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి పదంలో ముందుకు సాగడానికి రాబోవు పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను ఎక్కువ మెజారిటీతో గెలిపించడానికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# ఇందారం అటవీ ప్రాంతంలో అగ్ని ప్రమాదం

- ➤అవగాహన సదస్సులు జరిపినప్పటికీ జరుగుతున్న అగ్ని ప్రమాదాలు
- ➤మానవ నిర్లక్ష్యమే దీనికి కారణం మంటలు ఆర్పివేసిన అటవీ అగ్ని మాపక సిబ్బంది



**జైపూర్, నేటిధాత్రి:**
మంచిర్యాల జిల్లా అటవీ డివిజన్ పరిధిలోని జైపూర్ మండలం ఇందారం రక్షిత అటవీ ప్రాంతంలో ఆదివారం రాత్రి అగ్ని ప్రమాదం సంభవించింది. మంచి ర్యాల - హైదరాబాద్ ప్రధాన రహదారి ఆనుకొని ఉన్న ఇందారం అటవీ ప్రాంతంలో మంటలు వస్తున్నాయని అటవీ అభివృద్ధి సంస్థ, మంచిర్యాల రేంజ్ ప్లాంటేషన్ మేనేజర్ జి. సురేష్ కుమార్ కు ఆదివారం రాత్రి కొందరు పత్రికా విలేకరులు వారి సామాజిక భాధ్యతగా సమాచారం ఇచ్చారు. వెంటనే ఆయన తమ అటవీ శాఖ అధికారులకు, ఇతర సిబ్బందికి సమాచారం ఇచ్చి సంఘటన స్థలానికి చేరుకున్నారు.వాచర్ తుత్తుర్ల శంకర్ సహాయంతో ఫైర్ కంట్రోల్ బ్లోయర్ తో మంటలు అర్పివేయిస్తూ మంచిర్యా ల అగ్ని మాపక శాఖ వారికి సమాచారం ఇవ్వగా వెంటనే ఫైర్ ఇంజిన్ ను ప్రమాద స్థలానికి పంపించారు.అటవీ, అగ్ని మాపక సిబ్బంది అందరూ శ్రమించి మంటలు అడవి అంతా విస్తరించకుండా పూర్తిగా అర్పివేసారు. సకాలంలో ఈ మంటలను ఆర్పివేసి అటవీ ప్రాంతాన్ని రక్షించారు. ప్రధాన రహదారి వెంట వెళ్లే వారు సిగరెట్ లేదా బీడీలు తాగి పడేయడం వల్లే ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. మానవ నిర్లక్ష్యం వల్లే ఈ ప్రమాదం చోటు చేసుకుంది.అటవీ ప్రాంతాల్లో అగ్ని ప్రమాదాల విషయం లో ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకుంటేనే సాధ్యమైనంత వరకు వాటిని నివారించవచ్చని అటవీ అభివృద్ధి సంస్థ, మంచిర్యాల రేంజ్ ప్లాంటేషన్ మేనేజర్ జి. సురేష్ కుమార్ పేర్కొన్నారు.ఇలాంటి ప్రమాదాల వల్లే మంచిగా పెరిగిన పచ్చని చెట్లు ఎండిపోయి చనిపోతున్నాయన్నారు. ఎక్కడైనా అటవీ ప్రాంతాల్లో అగ్ని ప్రమాదాలు సంభవిస్తే అందుబాటులో ఉన్న ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# నాటు సారా( గుడుంబా) దారుని బైండోవర్



**జైపూర్, నేటిధాత్రి:**
మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం పౌనూర్ గ్రామపంచాయతీ గోపాల్ పూర్ కు చెందిన జుమ్మిడి మహేందర్ రాజయ్య ను గుడుంబా విక్రయ దారునిగా అనుమానిస్తూ తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్టు మంచిర్యాల డివిజన్ ఎక్సైజ్ శాఖ ఎస్సై వెంకటరమణ తెలిపారు. ఎన్నికల నేపథ్యంలో గ్రామాల్లో గుడుంబా క్రయ విక్రయ అనుమానిత కుటుంబాలను మంచిర్యాల డివిజన్ ఎక్సైజ్ శాఖ అధికారులు సోమవారం తనిఖీ చేశారు. కాగా జుమ్మడి మహేందర్ గుడుంబా క్రయ విక్రయాలకు పాల్పడితే లక్ష రూపాయల జరిమానా లేక ఒక సంవత్సరం పాటు జైలు శిక్ష అనుభవించవలసి ఉంటుందని హెచ్చరిస్తూ తహసీల్దార్ ప్రసాద్ వనజా రెడ్డి ఎదుట బైండోవర్ చేశారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ రాజేంద్రప్రసాద్, ప్రసాద్,మహేష్ ప్రణీత మంచిర్యాల అబ్కార్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# జైపూర్ ఎస్టిపిపిలో ఘనంగా నిర్వహించిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు



**జైపూర్, నేటిధాత్రి:**
మంచిర్యాల జిల్లా జైపూర్ మండల కేంద్రంలోని సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ లో ఆదివారం రోజున భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎస్టిపీపి ఈడి శ్రీ బసివి రెడ్డి ఇతర అధికారులు మరియు ఉద్యోగులతో కలిసి ఉదయం 7 గంటలకు ఎస్టిపిపి నుండి బైక్ ర్యాలీతో పెగడపల్లి వరకు వెళ్లి అక్కడ అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి, పూలమాలలతో నివాళులర్పించారు. అనంతరం ఆడిటోరియం వద్దకు చేరుకొని పతాక ఆవిష్కరణ చేశారు. తర్వాత నిర్వహించిన కార్యక్రమంలో జ్యోతి ప్రజ్వలన చేసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు సమర్పించారు. అలాగే ఈ సందర్భంగా కేక్ కట్ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఈడీ బసివి రెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగ శిల్పి , సామాజిక, ఆర్థిక వేత్తయని, బహుముఖ ప్రజ్ఞాశాలి అని, సమసమాజ నిర్మాణం కోసం నిరంతరం కృషి చేసిన వ్యక్తియని కొనియాడారు. అంబేద్కర్ అనేక వివక్షలకు గురి అవుతు కూడా అవమానాలకు కృంగిపోకుండా ఆ కసినీ మెట్లుగా ఉపయోగించుకొని తాను రెండు పిఎచ్ డి లను పొంది,64 సబ్జెక్టులలో మాస్టర్స్ సాధించి, సమాజ అభివృద్ధికై కృషి చేశారని, అంటరానితనాన్ని నిర్మూలించడానికి విద్య ఒక్కటే మార్గం అని సూచించారనీ అన్నారు. అలాగే విద్యను ప్రోత్సహించండి అదే వారి అభివృద్ధికి తోడ్పడుతుందని ఈడి అన్నారు. నిన్న ఎస్టిపిపిలో జరిగిన బ్లడ్ డొనేషన్ క్యాంపులో 121 మంది రక్తదానం చేశారని ప్రశంసించారు. సమాజంలో సమానంగా గౌరవించాలని పిలుపునిచ్చారు.అనంతరం వక్తలు మాట్లాడుతూ అంబేద్కర్ విశ్వవైతాలికుడు అనగా సమాజాన్ని మేల్కొల్పేవాడు అన్నారు. అంబేద్కర్ భారత రాజ్యాంగ పితామహుడు అని, బలహీన వర్గాల అభ్యున్నతికి ఎంతో కృషి చేశారని తెలిపారు. అలాగే అంబేద్కర్ రాజకీయ అధికారం లేకుంటే ఏ సామాజిక వర్గం అభివృద్ధి చెందలేదని అన్నారని తెలిపారు. ఐక్యరాజ్యసమితిలో కూడా అంబేద్కర్ జయంతిని జరుపుకుంటున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జైపూర్ లోని జడ్పీహెచ్ఎస్ స్కూల్ విద్యార్థులకు మరియు ఎస్టిపిపి ఉద్యోగులకు నిర్వహించిన క్విజ్, వ్యాసరచన మరియు డ్రాయింగ్ కాంపిటీషన్లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సేవా సమితి అధ్యక్షురాలు భవాని, ఈడి బసివి రెడ్డి , చీఫ్ ఆఫ్ (ఓ అండ్ ఎం ) శ్రీ జే ఎన్ సింగ్, ఏజీ ఎం (సివిల్ ) శ్రీ ప్రసాద్, ఏజీఎం( ఫైనాన్స్) శ్రీ సుధాకర్, ఏజీఎం (ఎఫ్జీడి) శ్రీ రమణ డీజీఎం శ్రీ మదన్మోహన్, ఎస్టీ ఎంప్లాయిస్ అధ్యక్షులు డి. పంతులు, ఎస్సీ లైసెనింగ్ ఆఫీసర్ శ్రీ వెంకటయ్య, ఎస్టి లైజనింగ్ ఆఫీసర్ శ్రీ బీమా, సి ఎం ఓఏఐ తరపున శ్రీ సంతోష్ కుమార్, ఏఐటీయూసీ పిట్ సెక్రటరీ సత్యనారాయణ రెడ్డి,పర్సనల్ మేనేజర్ శ్రీ రామశాస్త్రి, పవర్ మేక్ ప్లాంట్ హెడ్ శ్రీ అఖిల్ కపూర్ ఇతర అధికారులు ,ఉద్యోగులు మరియు స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇంటింటి ప్రచారం చేపట్టిన బీజేపీ నాయకులు



**చందుర్తి, నేటిధాత్రి:**
రానున్న పార్లమెంట్ ఎన్నికలలో కరీంనగర్ బిజెపి ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ గారిని గెలిపించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామంలో బిజెపి నాయకులు ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని చేపట్టారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడోసారి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రావాలి అంటే అన్ని పార్లమెంట్ నియోజకవర్గాలలో బిజెపి అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించి మూడోసారి దేశ ప్రధానిగా శ్రీ నరేంద్ర మోడీ గారిని చేసుకుందామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి చింతకుంట గంగాధర్ బిజెపి కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు పెరుక గంగరాజు బిజెపి ఓబీసీ మోర్చా మండలాధ్యక్షుడు చింతకుంట సాగర్ పేరుక రంజిత్ ముప్పిడి సత్తయ్య మెరుపుల వేణు అనీలు శేఖర్, ప్రకాష్ ,వెంకటేష్ ,తిరుపతి, మల్లేశం, నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు



# పెద్దపల్లిలో పెద్ద మెజారిటీతో గెలుస్తున్నం

## వరంగల్‌లో వంద శాతం విజయం మనదే : కేటీఆర్

హైదరాబాద్, నేటిధాత్రి :
వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఇటు కాంగ్రెస్‌కు.. అటు బీజేపీకి రాష్ట్రంలో ఒకేసారి ఎదురుదెబ్బ తగలబోతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. వరంగల్‌తో పాటు పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ముఖ్య నేతలతో ఆయన విడివిడిగా సమావేశం నిర్వహించారు. వరంగల్‌లో చివరి క్షణంలో కడియం శ్రీహరి కుటుంబం పార్టీకి మోసం చేసిన వ్యవహారంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతుందని తెలిపారు. కొందరు నాయకులు వలస వెళ్లినంత మాత్రాన ఎలాంటి నష్టం లేదని, ప్రజలంతా బీఆర్ఎస్ వెంటే ఉన్నారని స్పష్టం చేశారు.
వరంగల్ నుంచి బీఆర్ఎస్ తరపున బరిలోకి దిగిన డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్ అభ్యర్థిత్వంపై ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందని తెలిపారు. అందరి ఏకాభిప్రాయంతో అభ్యర్థి ఎంపిక జరిగిందని గుర్తు చేశారు. 2001 నుంచి కేసీఆర్‌తో కలిసి నడిచిన సుధీర్ కుమార్ గెలుపు కోసం కలిసికట్టుగా పనిచేయాలని పార్టీ శ్రేణులకు కేటీఆర్ పిలుపునిచ్చారు. చైతన్యానికి ప్రతీకైన వరంగల్ ప్రజలు బీఆర్ఎస్‌ను గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారని ధీమా వ్యక్తం చేశారు. ఇక పెద్దపల్లిలో కూడా గులాబీ గెలుపు ఖాయమైపోయిందని కేటీఆర్ అన్నారు. తెలంగాణ ఉద్యమ ప్రస్థానంతో పాటు సుదీర్ఘ రాజకీయ ప్రయాణంలో మచ్చలేని నాయకుడిగా బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌కు ప్రజల్లో ప్రత్యేక గుర్తింపు ఉందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కొప్పుల ఈశ్వర్ లాంటి ఉద్యమ గొంతుకను ఎన్నుకుంటేనే పార్లమెంట్లో తెలంగాణ వాణిని బలంగా వినిపించగలుగుతారని పేర్కొన్నారు. అన్నదాతల నుంచి మొదలుకొని ఆటో డ్రైవర్ల దాకా ప్రజలంతా కాంగ్రెస్ పార్టీపై ఆగ్రహంతో ఉన్నారని కేటీఆర్ తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి పార్లమెంట్ ఎన్నికల్లో తప్పకుండా ప్రజలు బుద్ధి చెప్తారని వెల్లడించారు. నాయకుల వలసల వల్ల పార్టీకి ఎలాంటి నష్టం లేదని, తెలంగాణ సమాజం బీఆర్ఎస్‌తోనే ఉందన్నారు.
ఇటు రాష్ట్రంలో, అటు దేశంలో చెప్పుకోవడానికి బీజేపీకి ఎజెండానే లేదని, అందుకే మతపరమైన భావోద్వేగాలను రెచ్చగొట్టి గట్టెక్కాలని చూస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. ఎన్నికల సందర్భంగా అసలైన సమస్యలు చర్చకు రాకుండా ప్రజల దృష్టిని మరల్చే ఇలాంటి కుట్రలను క్షేత్రస్థాయిలో తిప్పి కొట్టాలని సూచించారు. ప్రతి కార్యకర్త తానే అభ్యర్థిగా భావించి బీఆర్ఎస్ గెలుపు కోసం కదం తొక్కాలని కేటీఆర్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం అహర్నిశలు సమిష్టిగా పనిచేస్తామని, నాయకత్వం అప్పగించిన బాధ్యతను నెరవేరుస్తామని నేతలంతా వాగ్దానం చేశారు.

# ఇది సీబీఐ కస్టడీ కాదు.. బీజేపీ కస్టడీ

న్యూఢిల్లీ: నేటిధాత్రి :
ఇది సీబీఐ కస్టడీ కాదని, బీజేపీ కస్టడీ అని ఎమ్మెల్సీ కవిత అన్నారు. బయట బీజేపీ వాళ్లు మాట్లాడిందే లోపల సీబీఐ వాళ్లు అడుగుతున్నారని చెప్పారు. రెండేండ్ల నుంచి అడిగిందే అడుగుతున్నారని విమర్శించారు. వాళ్లకు కొత్తగా అడిగేందుకు ఏం లేదని తెలిపారు. సీబీఐ కస్టడీ ముగియడంతో అధికారులు కవితన ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో హాజరుపరిచారు. ఈ సందర్భంగా కోర్టు ఆవరణలో మీడియాతో మాట్లాడారు. కాగా, ఈ నెల 23 వరకు న్యాయస్థానం కవితకు జ్యుడీషియల్ కస్టడీ విధించింది. దీంతో ఆమెను అధికారులు తీహార్ జైలుకు తరలించనున్నారు. అయితే 14 రోజులపాటు కస్టడీ విధించాలని సీబీఐ కోరగా, 9 రోజుల కస్టడీకి ఇస్తూ కోర్టు తీర్పు వెలువరించింది. ఢిల్లీ మద్యం పాలసీ కేసులో ఎమ్మెల్సీ కవితను గత నెల 16న ఈడీ అధికారులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే.

# రైతులకు భరోసా కల్పించడంలో ప్రభుత్వం విఫలం

యాదాద్రి భువనగిరి, నేటిధాత్రి :
రాష్ట్రంలో రైతులకు భరోసా, ప్రజలకు భద్రత కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి అన్నారు. సోమవారం భువనగిరి బీఆర్ఎస్ పార్లమెంటు నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో వరస దొంగతనాలు జరుగుతున్నా పోలీసులు పట్టించుకోవడం లేదన్నారు. రైతుల ధాన్యం కొనుగోలు కోసం క్వింటాలుకు రూ. 2,700 మద్దతు ధర ఇవ్వాల్సి ఉంటే.. రూ. 2,100 మాత్రమే ఇస్తున్నారని తెలిపారు. మిల్లర్లతో అధికార పార్టీ కుమ్మక్కు అయిందని ఆరోపించారు. ప్రజలు కోరుకున్న మార్పు దిశగా మాత్రం ప్రభుత్వం పనిచేయడం లేదని విమర్శించారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు ప్రజల తరఫున పోరాడుతామన్నారు.





# చిత్రపటాలు పంచడమేనా.. బీజేపీ చేసే పని..?

కొడంగల్, నేటిధాత్రి :
కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వంపై సిద్దిపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. బీజేపోళ్లకు చెప్పుకోవడానికి పథకాలు లేవు కనుక చిత్రపటాలు, క్యాలెండర్లు, బ్యాగులు చీరలు పంచుతున్నారు. ఇదేనా బీజేపీ చేసే పని..? అని హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. కొడంగల్‌లో ఏర్పాటు చేసిన మహబూబ్‌నగర్ పార్లమెంట్ విస్తృత స్థాయి సమావేశంలో హరీశ్‌రావు పాల్గొని ప్రసంగించారు.
గెలిచినా.. ఓడినా ప్రజల మధ్య ఉండే పార్టీ బీఆర్ఎస్ పార్టీ. పెళ్లిళ్లకు కేసీఆర్ ఇచ్చే లక్షతో పాటు తులం బంగారం ఇస్తానని చెప్పారు. రేవంత్ రెడ్డి ఇవ్వకపోతే తులం బంగారం ఇచ్చే జిమ్మేదార్ నాది అన్నారు. మరి ఏమైందమ్మా ప్రియాంక గాంధీ తులం బంగారం సంగతి..? ఇప్పుడు లగ్గాల సీజన్ నడుస్తోంది. మార్చి, ఏప్రిల్‌లో ఫుల్ లగ్గాలు అయినాయి. కొడంగల్‌లో ఎవరికన్న తులం బంగారం వచ్చిందా..? మరి ఇప్పుడు ఎన్నికల్లో ఏ ముఖం పెట్టుకుని ఓట్లు అడుగుతారు. తులం బంగారం ఇస్తామన్న రేవంత్, ప్రియాంక ఎక్కడికి పోయారు..? ఇది మోసం కాదా..? అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు.
ఓడిపోతే ప్రధాన ప్రతిపక్షంగా కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలుకు పోరాడుతున్నాం. ప్రజల మధ్యలోనే ఉంటాం. ప్రజల కోసం పని చేసే పార్టీ బీఆర్ఎస్. ఈ ఎన్నికల్లో ఆలోచించాలి. కాంగ్రెస్, బీజేపీ ఓట్లు వేయమని అడుగుతున్నారు. పదేండ్ల బీజేపీ, పదేండ్ల బీఆర్ఎస్ పాలన చూశారు. బీఆర్ఎస్ ఏం చేసింది అని అడిగితే 100 స్కీమ్‌లు చెప్తారు. రైతుబంధు, రైతుబీమా, కేసీఆర్ కిట్, ఆసరా పెన్షన్లు, కల్యాణలక్ష్మి.. ఇలా వంద పథకాల పేర్లు మీరు చెప్పగలుగుతారు అని హరీశ్‌రావు తెలిపారు.

### మరి బీజేపీ ఏం చేసిందో చెప్పగలుగుతారా..?

మరి బీజేపీ ఏం చేసిందో చెప్పగలుగుతారా..? ప్రచారానికి గ్రామాల్లోకి వచ్చే బీజేపీ నాయకులకు నిలదీయండి. దళితులకు, గిరిజనులకు, రైతులకు, పేదలకు మంచి పని చేయలేదు. కొన్ని పనులైతే చేసింది.. పెట్రోల్ డిజీల్ ధర పెంచింది. అదే విధంగా గ్యాస్ సిలిండర్ ధర రూ. 1000 పెంచారు. ఎన్నికలు వచ్చాయంటే వంద దించారు. మనం ఏమన్న అమాయకులమా..? చెవుల్లో ఏమన్న పువ్వులు పెట్టుకున్నామా..? నిత్యావసరాల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. పెరిగిన ధరలతో పేదల నడ్డి విరిచింది ఈ బీజేపీ ప్రభుత్వం. పేదలు బతకడం కష్టమైంది. ఆకలి నిరుద్యోగం, పేదరికం పెరిగింది. ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు భర్తీ చేస్తామన్నారు. ఈ పదేండ్లలో 20 కోట్ల ఉద్యోగాలు ఇవ్వాల్సి ఉండే. నిరుద్యోగులను బీజేపీ మోసం చేసింది అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు.

### బీజేపీ నాయకులు మాటలతో మాయ చేయాలని చూస్తున్నారు..

బీజేపీ నాయకులకు చెప్పుకోవడానికి పథకాలు లేవు కనుక చిత్రపటాలు, క్యాలెండర్లు, బ్యాగులు, చీరలు పంచుతున్నారు. ఇదేనా బీజేపీ చేసే పని..? దేశ వ్యాప్తంగా 157 మెడికల్ కాలేజీలు ఇస్తే.. తెలంగాణకు ఒక్క మెడికల్ కాలేజీ ఇవ్వలేదు. దేశంలోని ఆయా రాష్ట్రాలకు 157 నర్సింగ్ కాలేజీలు ఇస్తే తెలంగాణకు మొండి చేయి చూపించారు. పాలమూరు %-% రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జాతీయ హోదా ఇవ్వకుండా మోసం చేసింది. గత ఎంపీ ఎన్నికల్లో మోదీ మహబూబ్‌నగర్ వచ్చి పాలమూరు %-% రంగారెడ్డి పూర్తి చేస్తామని చెప్పి కనీసం అనుమతి ఇవ్వలేదు. ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. బీజేపీ నాయకులు మాటలతో మాయ చేయాలని చూస్తున్నారు. జాగ్రత్తగా ఉండాలని ప్రజలకు హరీశ్‌రావు సూచించారు.

### తులం బంగారం ఏమైందమ్మా ప్రియాంక గాంధీ..?

అసెంబ్లీ ఎన్నికల్లో ఆరు గ్యారెంటీల పేరుతో అరచేతిలో వైకుంఠం చూపించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీపై సిద్దిపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే నిప్పులు చెరిగారు. ఆడ పిల్లల పెళ్లిళ్లకు ఇస్తామన్న తులం బంగారం హామీ ఏమైందంటూ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు ప్రియాంక గాంధీని హరీశ్‌రావు సూటిగా ప్రశ్నించారు. కొడంగల్ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన మహబూబ్‌నగర్ పార్లమెంట్ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో హరీశ్‌రావు పాల్గొని ప్రసంగించారు.
అసెంబ్లీ ఎన్నికల్లో హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో అమలు చేస్తామని చెప్పారు. మొదటి సంతకం ఆరు గ్యారెంటీల మీదనే చేస్తామన్నారు. అసెంబ్లీలో ఆ గ్యారెంటీలకు చట్టబద్ధత కూడా చేస్తామన్నారు. కానీ ఏది జరగలేదు. ఇదే కోస్గిలో ప్రియాంక గాంధీ వచ్చి ఏం మాట్లాడారు. అక్కాచెల్లెళ్ల

### రెండు లక్షల రుమాఫీ ఒక్కరికైనా అయిందా..?

రెండు లక్షల రుమాఫీ ఒక్కరికైనా అయిందా..? రుణమాఫీ అయినోళ్లంతా కాంగ్రెస్‌కు ఓటేయండి.. రుణమాఫీ కానోళ్లంతా కారు గుర్తుకు ఓటేయండి. వడ్లకు బోనస్ రూ. 500 అన్నాడు. కోస్గి మార్కెట్‌లో వడ్లు రూ. 2200 లకే అమ్ముడు పోతున్నాయి. బోనస్ 500 అన్నాడు.. మరి రూ. 2700లకు కొనాలి కదా..? ముచ్చట్లతో ప్రజలను నమ్మించి ఓట్లు వేయించుకుని మోసం చేస్తున్నారు. వ్యవసాయ పనులు ప్రారంభమయ్యే లోపే రైతుబంధు 15 వేలు ఇస్తామన్నాడు. పదిహేను వేలు ఎవరికైనా వచ్చాయా..? రైతులకు ఆరు ముచ్చట్లు చెప్పి ఒక్కటి కూడా అమలు చేయలేదు. రూ. 2 లక్షల రుణమాఫీ, బోనస్ 500, రైతుబంధు రూ. 15 వేలు, కౌలు రైతులకు రూ. 15 వేలు, వ్యవసాయ కూలీలకు రూ. 12 వేలు, 24 గంటల కరెంట్ అన్ని మోసమే. ఒక్కటి కూడా అమలు చేయలేదు. మోసం చేసిన కాంగ్రెస్‌కు ఈ ఎన్నికల్లో గుణపాఠం చెప్పాల్సిన అసవరం ఉందని హరీశ్‌రావు అన్నారు.

### రేవంత్ రెడ్డి నీళ్లు రాకుండా అడ్డుకుంటున్నారు..

పాలమూరు ఎత్తిపోతల పథకంలో భాగమైన కరివెన ప్రాజెక్టు పూర్తయింది. అక్కడ్నుంచి కొడంగల్‌కు కాల్వలు తవ్వడానికి టెండర్లు పిలిచాం. గట్టిగ పని చేస్తే మూడు నుంచి ఆరు నెలల్లో పూర్తవుతాయి. ఆ కాల్వలు తవ్వితే లక్షా 30 వేల ఎకరాలకు నీళ్లు వస్తాయి. కానీ ఆ టెండర్లను రేవంత్ రెడ్డి రద్దు చేసి కాలయాపన చేస్తున్నారు. రేవంత్ రెడ్డి నీళ్లు రాకుండా అడ్డుకుంటున్నారని హరీశ్‌రావు పేర్కొన్నారు.

### కొడంగల్‌లో జర్నలిస్టులకు బెదిరింపు కాల్స్ వస్తున్నాయట.. ఇది దురదృష్టకరం..

రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం చివరకు జర్నలిస్టులను కూడా వదిలిపెట్టడం లేదని, వారిని కూడా బెదిరిస్తున్నట్లు తమకు తెలిసిందని సిద్దిపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. కొడంగల్ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన మహబూబ్‌నగర్ పార్లమెంట్ నియోజకవర్గం విస్తృత స్థాయి సమావేశంలో హరీశ్‌రావు పాల్గొని మాట్లాడారు.
కొడంగల్‌లో ఏవన్న కష్టాలు ఉన్నాయని రాస్తే జర్నలిస్టులకు కూడా బెదిరింపు కాల్స్ వస్తున్నాయని తెలిసిందని హరీశ్‌రావు తెలిపారు. ప్రజల కష్టాలు ప్రభుత్వానికి చెప్పడానికి జర్నలిస్టులు పని చేస్తున్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కూడా జర్నలిస్టులు తమ వంతు ప్రయత్నం చేస్తారు. ప్రజా సమస్యలు పట్టించుకోకుండా నిద్ర పోతున్న ప్రభుత్వాలను తట్టి లేపడానికి కూడా జర్నలిస్టులు పని చేస్తున్నారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య పని చేసే జర్నలిస్టులకు కోస్గి, కొడంగల్‌లో బెదిరింపు కాల్స్ వస్తున్నాయంటే ఇది దురదృష్టకరం, సిగ్గుచేటు అని హరీశ్‌రావు మండిపడ్డారు.





# ఆరు గ్యారెంటీలపై సమాధానం ఇవ్వండి

హైదరాబాద్, నేటిధాత్రి :
భారాస హయాంలో రైతులకు అన్నివిధాలుగా అన్యాయం జరిగిందని కేంద్ర మంత్రి, తెలంగాణ భాజపా అధ్యక్షుడు కిషన్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్నదాతలను నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. హైదరాబాద్ బిజెపి కార్యాలయంలో నిర్వహించిన రైతు దీక్షలో ఆయన మాట్లాడారు. బిఆర్ఎస్‌కు ఓటేస్తే మురికిలో వేసినట్టేనని బిజెపి తెలంగాణ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. బిజెపి రాష్ట్ర కార్యాలయంలో కిషన్ రెడ్డి రైతు దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడారు. రైతులకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ దీక్ష
చేపట్టామన్నారు. రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ చేయడంతో పాటు రైతు భరోసా, రైతు కూలీలకు రూ. 12 వేలు, వరికి రూ. 500 బోనస్, పంట నష్టపోయిన రైతులకు రూ. 25 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్‌కు ప్రస్తుతం లీడర్ లేదని, వాళ్ల కూటమికి టెంట్ లేదని ఎద్దేవా చేశారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ వచ్చినా, సచ్చినా పోయేదేంలేదని ఆయన చురకలంటించారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఆరు గ్యారంటీలతోపాటు మేనిఫెస్టో పేరుతో కాంగ్రెస్ అనేక హామీలు ఇచ్చినట్లు గుర్తు చేసిన ఆయన.. వెన్నుపోటు పొడవడమే ఇందిరమ్మ రాజ్యమా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల అమలుకు ఎలాంటి కార్యాచరణ చేస్తారో చెప్పాలి. దళిత బంధు, గిరిజన బంధు పేరుతో కేసీఆర్ వెన్నుపోటు పొడిచారు. గత భారాస సర్కారు అడుగు జాడల్లోనే ప్రస్తుత ప్రభుత్వం నడుస్తోంది. రూ. 2 లక్షల రుణ మాఫీ చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం దగా చేసింది. బ్యాంకులు అన్నదాతలకు కొత్త రుణాలు ఇచ్చే పరిస్థితి లేదు. దీంతో దళారుల వద్ద అధిక వడ్డీకి డబ్బులు తీసుకుని వ్యవసాయం చేస్తున్నారు. రేవంత్‌రెడ్డికి దిల్లీకి వెళ్లడంలో ఉన్న శ్రద్ధ.. ధాన్యం కొనుగోలులో లేదు. ఎకరానికి రూ. 15 వేలు రైతు భరోసా ఎప్పుడు ఇస్తారు? పాత గ్యారంటీలు పక్కన పెట్టి తుక్కుగూడలో కొత్త గ్యారంటీలు ప్రకటించారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను రాహుల్ గాంధీ మరిచిపోయారా? వరికి రూ. 500 బోనస్ ఒక్కరైతుకైనా ఇచ్చారా? కాంగ్రెస్ హయాంలో ఎరువులను బ్లాక్‌లో కొనేవారు. నరేంద్ర మోదీ ప్రధాని అయ్యాక బ్లాక్ మార్కెట్‌కు అడ్డుకట్ట వేశారు. ప్రస్తుతం ప్రతి రైతుకు కావాల్సినంత యూరియా అందుబాటులో ఉంది' అని కిషన్‌రెడ్డి అన్నారు.

# ఏసీబీ వలలో అవినీతి తిమింగలాలు..

హైదరాబాద్, నేటిధాత్రి :
లంచం తీసుకుంటూ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో పలువురు అధికారులు ఏసీబీకి పట్టుబడ్డారు. నిందితులపై ఏసీబీ అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. వివరా ల్లోకి వెళ్తే.. హాస్పిటల్‌లో ఫార్మసీకి అనుమతి ఇచ్చేందుకు నల్లగొండ డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్ సోమశేఖర్ రూ. 18 వేలు డిమాండ్ చేశాడు. దీంతో బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. వారి సూచనల మేరకు సోమశేఖర్‌కు లంచం ఇస్తుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

### హుజురాబాద్‌లో ఆర్టీసీ డిపో మేనేజర్..

కరీంనగర్ జిల్లా హుజురాబాద్‌లో రూ. 20 వేలు లంచం తీసుకుంటూ హుజురాబాద్ ఆర్టీసీ డిపో మేనేజర్ ఏసీబీకి చిక్కాడు. ఆర్టీసీ డ్రైవర్‌పై శాఖపరమైన కేసు కొట్టివేసేందుకు లంచం అడిగాడు. దీంతో చేసేదేమి లేక బాధితుడు ఏసీబీని ఆశ్రయించాడు. వారి సూచనల మేరకు లంచం ఇస్తుండగా ఎల్కతుర్తిలోని ఓ హోటల్‌లో రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఏసీబీ అధికారులు నిందితుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

### రూ. 25 వేలు లంచం తీసుకుంటూ ఎస్ఐ..

మరొక సంఘటనలో ఎస్ఐ రూ. 25 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడింది. కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలోని ఆసిఫాబాద్ ఎస్ఐ రాజ్యలక్ష్మి స్టేషన్ బెయిల్ ఇచ్చేందుకు రూ. 40 వేలు లంచం డిమాండ్ చేసింది. అందుకు అంగీకరించిన బాధితుడు నేరుగా ఏసీబీ అధికారులను కలిశాడు. వారి సూచనల మేరకు రూ. 25 వేలు లంచం ఇస్తుండగా ఏసీబీ అధికారులు వలపన్ని పట్టుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ఎండిన పంటలను చూసేది లేదు.. రైతులకు భరోసా ఇచ్చేది లేదు

హైదరాబాద్, నేటిధాత్రి :
సాగు నీరులేక పంటలు ఎండిపోతున్నా కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి విమర్శించారు. హస్తం పార్టీ నేతలు పాలనను గాలికి వదిలేశారని విమర్శించారు. కేసీఆర్‌ను బద్నాం చేసేందుకు ఆ పార్టీ ప్రయత్నిస్తున్నదని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇచ్చిన హామీ మేరకు పంటకు బోనస్ ఇస్తారో లేదో చెప్పాలన్నారు. తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. జలాశయాల్లో నీటి లభ్యత ఉన్నా ప్రభుత్వ నిర్వహణ లోపం వల్ల ప్రజలకు ఇబ్బందులు కల్పిస్తున్నారు. ఒక్క మార్చి నెలలోనే అధికారిక లెక్కల ప్రకారం 1 లక్ష 45 వేల ట్యాంకర్లను వాడారని చెప్పారు. ఇవి కాక ఎన్ని రెట్లు ప్రైవేట్ ట్యాంకర్లు నీళ్ల వ్యాపారం చేశారో కళ్లారా చూస్తున్నామని విమర్శించారు.
యాసంగి పంటలు వస్తున్నా వరి ధాన్యాన్ని ఎక్కడ నిల్వ చేయాలో ఇప్పటికీ స్పష్టలేదన్నారు. యాసంగి పంటను కనీస మద్దతు ధరకు కొనాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పాలనలో 65 లక్షల మెట్రిక్ టన్నుల నిల్వ సామర్థానికి పెంచామని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇతర పార్టీ నుంచి చేరికలపై దృష్టి పెట్టిందన్నారు. కేసీఆర్ హయాంలో సాగు, తాగునీటికి కొరత రాలేదని తెలిపారు. రైతుల ఆత్మహత్యల వివరాలు పంపినా ప్రభుత్వం నుంచి స్పందన కరువైందన్నారు. ఆత్మహత్య



చేసకున్న రైతు కుటుంబాలను పరామర్శించడం లేదని చెప్పారు. ఎండిన పంటను చూసేది లేదు.. రైతులకు భరోసా ఇచ్చేది లేదన్నారు. పాలనపై, ప్రజలపై మంత్రులకు ఎలాంటి శ్రద్ధ లేదని ఆగ్రహం వ్యక్తంచేశారు.
కేసీఆర్ మీద కోపంతో మహనీయుడు అంబేద్కర్‌ను కాంగ్రెస్ పార్టీ అవమానించిందని ఆరోపించారు. కేసీఆర్ కట్టించాడన్న అక్కసుతో ప్రజలు, ప్రజా సంఘాలు అంబేద్కర్ విగ్రహం దగ్గరికి వెళ్లకుండా తాళం వేశారని ఆగ్రహం వ్యక్తంచేశారు. మరి అప్పుడు కేసీఆర్ కట్టించిన సెక్రటేరియట్‌లో కూర్చోకండని వెల్లడించారు. కేసీఆర్ కట్టించిన మిషన్ భగీరథ నుంచి నీళ్లు ఇవ్వకుండా మీరు సొంత కార్యక్రమంతో నీళ్లు ఇవ్వాలన్నారు. కాంగ్రెస్ పార్టీకి అంబేద్కర్ అంటే మొదటి నుంచి గిట్టదన్నారు.

# వేసవి ప్రయాణికులతో రైళ్లు రద్దీ

## మరో 15 ప్రత్యేక రైళ్లను ప్రకటించిన రైల్వే శాఖ

హైదరాబాద్, నేటిధాత్రి : వేసవి ప్రయాణికులతో రైళ్లు రద్దీగా మారాయి. ప్రస్తుత పరిస్థితుల్లో ట్రైన్‌లో వెళ్లడమంటే సాహసమే అని చెప్పాలి. ఈ రద్దీని దృష్టిలో పెట్టుకొని దక్షిణమధ్య రైల్వే ప్రత్యేక రైళ్లు నడపాలని నిర్ణయించింది. ఏకంగా 15 రైళ్లను ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకొచ్చింది. రైల్వే ప్రయాణీకులు తాకిడి నేపథ్యంలో దక్షిణ మధ్య రైల్వే జోన్ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ప్రయాణీకుల సంఖ్యకు అనుగుణంగా రైళ్ల సంఖ్యను పెంచారు. 15 ప్రత్యేక రైళు ఏర్పాటు చేస్తున్నట్టు రైల్వే అధికారులు వెల్లడించారు. వేసవిలో పెరుగుతున్న ప్రయాణీకుల రద్దీని దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్టు అధికారులు పేర్కొన్నారు. ఈ ప్రత్యేక రైళ్లు మే ఒకటో తేదీ నుంచి ఆగస్టు రెండో తేదీ వరకు షెడ్యూల్ వారీగా రాకపోకలు కొనసాగిస్తాయని అధికారులు తెలిపారు. పాట్నా - సికింద్రాబాద్, హైదరాబాద్ - పాట్నా, దనపూర్ - సికింద్రాబాద్, దనపూర్ - బెంగుళూరు వంటి స్టేషన్ల మధ్య ఈ ప్రత్యేక రైళ్లు నడవనున్నాయి. రైళ్లు, రిజర్వేషన్ వివరాలకు ఎస్‌సీఆర్ వెబ్‌సైట్‌ను సంప్రదించాలని అధికారులు సూచించారు. దక్షిణ మధ్య రైల్వే అధికారులు అదనంగా ఏర్పాటు చేస్తున్న రైళ్ల వల్ల ప్రయాణీకులకు ఎంతో మేలు కలుగనుంది. వేసవి సెలవులు నేపథ్యంలో అనేక ప్రాంతాలకు, టూర్లకు వెళ్లే వారి సంఖ్య అధికంగా ఉంటుంది. అందుకు అనుగుణంగా రైళ్లు లేకపోవడంతో ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రయాణీకుల ఇబ్బందులను గుర్తించిన దక్షిణ మధ్య రైల్వే ప్రత్యేకంగా ఏర్పాట్లు చేస్తోంది. అదనంగా 15 రైళ్లను నడపాలని నిర్ణయించడం వల్ల వేలాది మంది ప్రయాణీకులు సాఫీగా ప్రయాణం సాగించేందుకు అవకాశం కలుగుతుంది. ప్రతిరోజూ వందలాది మంది ఆయా ప్రాంతాలు గుండా ప్రయాణాలు సాగించడానికి అనువుగా ఈ నిర్ణయం దోహదం చేస్తుందని అధికారులు వెల్లడిస్తున్నారు.

# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన పిప్పాల రాజేందర్



**భూపాలపల్లి, నేటిధాత్రి:**
హైదరాబాద్‌లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన భూపాలపల్లి కాంగ్రెస్ పార్టీ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ పిప్పాల రాజేందర్ మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేసిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి రాజేందర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# పాఠశాలను సందర్శించిన జిల్లా విద్యాధికారి రాధా కిషన్



**కొల్చారం (మెదక్), నేటిధాత్రి :**
సోమవారం నుండి ఒకటవ తరగతి నుండి తొమ్మిదవ తరగతి వరకు వార్షిక పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో జిల్లా విద్యాధికారి రాధా కిషన్, మండల విద్యాధికారి నీలకంఠం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొల్చారం, ప్రాథమిక పాఠశాల కొల్చారం, లేక్ వ్యూ ప్రైవేట్ పాఠశాల కొల్చారం, సీతారాం తండా, రంగంపేట ఉన్నత పాఠశాల ప్రాథమిక పాఠశాలలను సందర్శించారు. తరగతి గదులను సందర్శించి పరీక్షల నిర్వహణ పరిశీలించడం జరిగింది, విద్యార్థుల హాజరు గురించి ఉపాధ్యాయులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి రాధా కిషన్, ఎంఈఓ నీలకంఠం మాట్లాడుతూ ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని విద్యార్థులకు తాగునీరు అందుబాటులో ఉంచాలని, అదేవిధంగా మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు.

# రెండు ఏటీఎంలను ధ్వంసం చేసిన దుండగులు



**హైదరాబాద్, నేటిధాత్రి :**
రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం పాలమాకులలో దుండగులు రెండు ఏటీఎంలను ధ్వంసం చేశారు. ఏటీఎంలలోని నగదును దోచుకెళ్లేందుకు గుర్తు తెలియని దుండగులు ఏటీఎంలను కట్టర్లతో కట్ చేశారు. స్థానికుల సమాచారంతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సీసీ ఫుటేజీ ఆధారంగా విచారణ చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# నేటిధాత్రి కథనానికి స్పందన

**మహబూబ్ నగర్ జిల్లా, నేటిధాత్రి :**
వృధాగా పోతున్న మిషన్ భగీరథ నీళు అనే కథనానికి మహబూబ్ నగర్ జిల్లా ఉన్నత అధికారులు స్పందించారు. రెండు మూడు నెలలుగా మిషన్ భగీరథ పైప్ లైన్ పగిలి నీరు వృధాగా పోతుండడంతో మండలంలోని కొన్ని గ్రామాల ప్రజలు ఇబ్బందికి గురయ్యారు. ఎట్టకేలకు నేటి ధాత్రి కథనానికి మిషన్ భగీరథ అధికారులు స్పందించి మిషన్ భగీరథ పైప్ లైన్ బాగు చేయించారు. అది చూసిన పలు గ్రామాల ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఏప్రిల్ నెలలో భానుడి తాపానికి తట్టుకోలేక ప్రజలు విలవిలలాడకుండా మండలంలో మిషన్ భగీరథ పైప్ లైన్ పై ఎలాంటి సమస్య వచ్చినా 24 గంటల్లో మేము అందుబాటులో ఉంటామని మిషన్ భగీరథ ఎఈ సాయి


వృధాగా పోతున్న మిషన్ భగీరథ నీళ్లు.



ప్రశాంత్ ఒక ప్రకటనలో తెలిపారు.

# బస్టాండ్‌లో కొత్తగా మరుగుదొడ్లు మూత్రశాల నిర్మానించాలి

**వనపర్తి, నేటిదాత్రి:**
వనపర్తిబీఆర్టీసీ బస్టాండు లో మరుగుదొడ్లు మూత్రశాల లు నిర్మాణంకొత్తగా చేయాలని డిపో మేనేజర్ వేణుగోపాల్ కు తెలంగాణ దళిత రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు గంధం సుమన్ వినతి పత్రం అందజేశారు ఈసందర్భం గాఅయిన మాట్లాడుతూ వనపర్తి జిల్లా కేంద్రంలో ఉన్న ఆర్టీసీ బస్టాండ్ దాదాపు 45 సంవత్సరాల క్రిందట నిర్మాణం ప్రారంభం చేసినార ని ప్రయాణికులకు ప్రజలకు అప్పుడున్న జనాభాకు తగ్గట్లు మరుగుదొడ్లు మూత్రశాలను మహిళలకు పురుషులకు ఏర్పాటు చేసినార ని అన్నారు ప్రస్తుతం వనపర్తి జిల్లా కేంద్రము కావడం వలన 14 మండలాలు వివిధ గ్రామాలు ప్రజలు వివిధ ప్రాంతాలకు ఆర్టీసీ బస్సు ల ద్వారా ప్రయాణం చేస్తారని అక్కడికి వచ్చే ఆర్టీసీ బస్టాండ్ లో మరుగుదొడ్లు సరిపో వడము లేదని ప్రయాణికులు ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రజలకు ప్రయాణికులకు నూతనంగా మరుగుదొడ్లు మూత్రశాలు 30 ఏర్పాటు చేయాలి



చేయాలని వనపర్తి జిల్లా ఆర్టీసీ డిఎం కు ఇచ్చిన వినతి పత్రంలో కో రా రు తెలంగాణ దళిత రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జి శ్రీకాంత్ ఉన్నారు.

# ఈ చిన్న పాపకు కాలుకు ఆపరేషన్ ఖర్చుకు సహాయం చేయండి

## సీపీఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్..

**భూపాలపల్లి, నేటిధాత్రి :**
భూపాలపల్లిలో ఎల్బీనగర్లో కిరాయి కుంటున్న కాజీపేట నరేష్ సుమలత దంపతుల కూతురైన పాప కాజీపేట అక్షయను ఈరోజు ఆ కుటుంబాన్ని సందర్శించి పాప ఆరోగ్య పరిస్థితిని తెలుసుకోవడం జరిగింది దీపావళి రోజున టపాకాయలు కాలుస్తుండగా పాపకు రెండు కాళ్లు కాలిపోయినవి ఒక కాలు ఆపరేషన్ చేయించినారు మరో కాలు ఆపరేషన్ చేయడం కొరకు ఆర్థిక స్తోమత లేక పాప మంచానికి పరిమితం అయిపోయినది ఆమె నడవలేక పోతున్నది ఆడుతూ పాడుతూ తిరగాల్సిన పాప మంచానికి పరిమితం కావడం వలన తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఆర్థిక స్తోమత లేక మా పాపను మంచిగా చేసుకోలేని పరిస్థితి లేదని బాధపడుతూ ఉన్నారు సొంత



ఊరు జూబ్లీ నగర్ రేగొండ మండలం నుండి వలస వచ్చి భూపాలపల్లి లో నివాసం ఉంటున్నాం వృత్తి రీత్యా పెయింటర్ పని చేసుకుంటున్నానని ఇవి నా కుటుంబ పోషణ కోసం మాత్రమే సరిపోతోంది పాపకు మెరుగైన వైద్యం అందించాలంటే మూడు లక్షల దాకా ఖర్చవుతుందని అన్నారు దయ దయమయిలైన స్వచ్ఛంద సంస్థలు మానవతావాదులు మేధావులు ఉద్యోగులు స్పందించి పాపకు కాలు ఆపరేషన్ కోసం సహాయం చేసే ఆదుకోవాలని సి.పి.ఐ ఎం.ఎల్ లిబరేషన్ పక్షాన మీ అందరికీ విజ్ఞప్తి చేస్తా ఉన్నాను. నరేష్ ఫోన్ పే నెంబర్. 9963368628. తోసిన సహాయం చేసి ఆదుకోవాలని కోరుకుంటున్నాను.

# స్పోర్ట్స్ కారును తగలబెట్టిన దుండగులు

**హైదరాబాద్, నేటిధాత్రి:**
తీసుకున్న అప్పు తిరిగి చెల్లించలేదని చెప్పి.. బాధితుడి స్పోర్ట్స్ కారును దుండగులు తగలబెట్టారు. ఈ ఘటన హైదరాబాద్‌లోని పహాడిషరీఫ్ పోలీసు స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.
అయితే ఓ వ్యక్తి తనకు అవసరం ఉండి మరొకరి వద్ద అప్పుగా డబ్బులు తీసుకున్నాడు. కానీ సకాలంలో ఆ అప్పు తిరిగి చెల్లించలేకపోయాడు. దీంతో ఇరు వర్గాల మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. అప్పుగా ఇచ్చిన డబ్బులు చెల్లించడం లేదని చెప్పి.. బాధితుడి స్పోర్ట్స్ కారును అడ్డుకున్నారు. అనంతరం ఆ కారుకు



నిప్పంటించారు. కారు మంటల్లో పూర్తిగా కాలిపోయింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# పాలమూరు ఎంపీగా డీకే అరుణమ్మ గెలిపించి నరేంద్ర మోడీకి బహుమతిగా ఇస్తాం..

## రాజాపూర్ మండల అధ్యక్షులు కావలి రామకృష్ణ

**మహబూబ్ నగర్ జిల్లా, నేటిధాత్రి :**
సోమవారం రోజు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో జడ్చర్ల నియోజకవర్గం రాజాపూర్ మండలంలోని గుండ్ల పొట్లపల్లి గ్రామంలో బూత్ 100లో పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా ప్రచారం నిర్వహించడం జరిగింది. గ్రామంలో ప్రతి ఒక్క మహిళ యువకులు నాయకులు అందరూ డీకే అరుణమ్మ కు ఓటులు వేసి భారీ మెజారిటీతో గెలిపించి పాలమూరు ఎంపీగా నరేంద్ర మోడీకి బహుమతిగా ఇస్తామని రాజాపూర్ మండలంలోని పలు గ్రామాల ప్రజలు తెలియజేయడం జరిగిందన్నారు. నరేంద్ర మోడీ పథకాలను గడపగడపకు తెలియజేస్తు ఆ గ్రామంలో ప్రచారం నిర్వహించారు. భారతీయ జనతా పార్టీ రాజాపూర్ మండలం డీకే అరుణమ్మను కచ్చితంగా



గెలిపిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్చర్ల ప్రభారి విజయన్న మహబూబ్ నగర్ పార్లమెంట్ ఇంచార్జ్ సామల నర్సింలు , జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు డబ్బ్యా నరసింహులు , జిల్లా కార్యదర్శి అశోక్ మండల అధ్యక్షులు కావలి రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి ఆనంద్ , సింగల్ విండో డైరెక్టర్ రాజు, సీనియర్ నాయకులు శేఖర్ గౌడ్, శక్తి కేంద్ర ఇంచార్జ్ బాల గౌడ్. ఆలే మధు, మండల ఉపాధ్యక్షులు అరుణ్ కుమార్, పార్టీ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# బీజేపీ పార్టీ ఎంపీ అభ్యర్థి ఆరూరి రమేష్‌ను గెలిపించాలి

## రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెన్నంపల్లి పాపయ్య

**భూపాలపల్లి, నేటిధాత్రి :**
భారతీయ జనతా పార్టీ భూపాలపల్లి అర్బన్ అధ్యక్షులు సామల మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో కాసింపల్లి సెగ్గంపల్లి జంగేడు పకీరు గడ్డ కాలనీలలో ఇంటింట ప్రచారం చేయడం జరిగింది ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెన్నంపల్లి పాపన్న హాజరై వారు మాట్లాడుతూ వరంగల్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి అరూరి రమేష్ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరడం జరిగింది రాష్ట్రంలో ఇటీవల అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అనేకమైనటువంటి హామీలు ఇచ్చి మరి ఏ ఒక్కటి కూడా నెరవేర్చకుండా మహిళలకు 2500 రూపాయలు ఇస్తానన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇంతవరకు ఏ మహిళ కూడా ఇవ్వలేదని వారన్నారు డిసెంబర్ 9వ తారీకు రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తానన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రేవంత్ రెడ్డి మరి ఇప్పటి వరకు ఏ ఒక్క రైతుకు కూడా రుణమాఫీ చేయలేదన్నారు అంతే కాకుండా రైతులకు రైతు



భరోసా 15000 ఇస్తానని రైతు కూలీలకు 12,000 ఇస్తానని మరి ఏ ఒక్కరికి కూడా ఇచ్చిన దాఖలాలు లేవు మూడోసారి కేంద్రంలో నరేంద్ర మోడీ 400 ఎంపీ సీట్లకు పైగా గెలిచి దేశ ప్రధాని కావడం కాయం ప్రజలందరికీ అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చిన ఘనత బిజెపి పార్టీదీ విశ్వకర్మ యువజన ద్వారా 18 కులవృత్తులకు శిక్షణ ఇచ్చి మరి మూడు లక్షల రూపాయల లోను ఇచ్చేది కేంద్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు ప్రతి ఒక్కరికి పేద మధ్యతరగతి వాళ్లకు అండగా ఉన్నది అంటే భారతీయ జనతా పార్టీ నరేంద్ర మోడీ ప్రభుత్వం కాబట్టి వరంగల్ పార్లమెంటు అభ్యర్థి ఆరూరి రమేష్ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలందరినీ కూడా కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో ఓబీసీ జిల్లా అధ్యక్షులు దొంగల రాజేందర్ జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు వేషాల సత్యవతి అర్బన్ ప్రధాన కార్యదర్శి తుమ్మేటి రామ్ రెడ్డి జోరు కృష్ణ కాంత్ బూతు అధ్యక్షులు రాజు అనిల్ గుణ తదితరులు పాల్గొన్నారు.

# మిగిలిపోయిన రోడ్ల విస్తరణ పనులు వెంటనే చేపట్టాలి ఐక్యవేదిక

**వనపర్తి నేటిదాత్రి :**
వనపర్తి పట్టణంలో మిగిలిపోయిన రోడ్ల విస్తరణ పనులు వెంటనే చేపట్టాలని అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు సతీష్ యాదవ్ జన సమితి అధ్యక్షులు ఖాదర్ పాషా సీపీఐ నేత గోపాలకృష్ణ 15వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ బండారు కృష్ణ గంధం నాగరాజ్ గంధం సుమన్ 15వ వార్డు ప్రజలు బండారు భాస్కర్ చికెన్ సెంటర్ శీను యాదమ్మ భాగ్యలక్ష్మి బండార్ మధు కోరారు వారు మాట్లాడుతూ రామ టాకీస్ నుంచి ఒక సైడ్ బీటీ రోడ్ ఒక సైడు బీటి రోడ్డు వేయకుండా వదిలి వేశారని గుంతలు ఉన్నాయని యూనియ న్ బ్యాంకు వరకు అదే విధంగా ఉన్నదని రోడ్డు ప్రమాదకరంగా ఉండడంవల్ల ద్విచక్ర వాహనాలు దుమ్ముతో ప్రజలు తీవ్ర



ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే బీ టి రోడ్డు నిర్మాణం చేపట్టాలని వారు డిమాండ్ చేశారు స్థానిక ఎమ్మెల్యే మెగా రెడ్డి జిల్లా కలెక్టర్ స్పందిం చి మిగిలి పోయిన బిటి రోడ్డు ను వేయించాలని వారు విజ్ఞప్తి చేశారు పానగల్ రోడ్డు పాలిటెక్నిక్ రోడ్ కొత్తకోట రోడ్డు రోడ్ల విస్తరణ చేయకపోవడంతో రోడ్డు చిన్నగా ఉండటంవల్ల ప్రయాణికులు వాహనదారులు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని టీజేఎస్ అధ్యక్షులు ఖాదర్ బాషా ఐక్యవేదిక అధ్యక్షులు సతీష్ యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో వచ్చిన నిధులను వాపస్ పోయాయని ఆ యొక్క జీవో ను మార్చి వెంటనే రోడ్ల విస్తరణ చేయాలని నష్టపోయిన బాధితులకు నష్టపరిహారం చెల్లించాలని వారు డిమాండ్ చేశారు.

# బీజేపీ అభ్యర్థి గెలుపు కోసం ఇంటింటి ప్రచారం

**చిట్యాల, నేటిధాత్రి :**
భారతీయ జనతా పార్టీ చిట్యాల బిజెపి మండల అధ్యక్షులు బుర్ర వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచార కార్యక్రమం మండల కేంద్రంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షులు ఏడునుతల నిశిధర్ రెడ్డి విచ్చేసి ఇంటింటి ప్రచారం పాల్గొని అనంతరం ఆయన మాట్లాడుతూ మరొక్కసారి నరేంద్ర మోడీ ని మూడోసారి గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని ప్రధానమంత్రినరేంద్ర మోడీ సంక్షేమ పథకాలు పల్లె పట్నం అని తేడా లేకుండా ప్రతి గ్రామంలో పేద మధ్యతరగతి ప్రజలకు చేరాయని కరోనా కష్టకాలంలో కూడా దేశాన్ని కాపాడుకున్న గొప్ప మహా నాయకుడు అని ఏ దేశం చేయని విధంగా ఉచిత కరోనా టీకాను ఇప్పించిన ఘనత నరేంద్ర మోడీది, ఆయన యొక్క ఆలోచన విధానాలతోని



ప్రపంచంలోనే అగ్రగామిగా మన భారతదేశం అభివృద్ధి చెందుతున్నదని బడుగు బలహీన వర్గాలకు పెద్దపీట వేస్తూ ఆయన విశ్రాంతి లేకుండా పనిచేస్తున్నారని అలాంటి నాయకుడు మనకు దొరకడము మన దేశ ప్రజల అదృష్టమని మళ్లీ ఒకసారి నరేంద్ర మోడీ ని ప్రధానమంత్రి చేయాల్సిన బాధ్యత మన అందరి పైన ఉన్నదని కావున పార్టీలకతీతంగా నరేంద్ర మోడీ అభివృద్ధిని కొనియాడుతున్నారని ప్రతి ఒక్కరూ కమలం పువ్వు గుర్తుకు ఓటేసి నరేంద్ర మోడీ కి వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి ఆరురీ రమేష్ ని గెలిపించి ఒక బహుమతిగా ఇవ్వాల్సిన బాధ్యత మన అందరి పైన ఉన్నదని ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు గుండ సురేష్ చెక్క నరసయ్య గజనాల రవీందర్ బీజేవైఎం మండల అధ్యక్షులు మైదాన్ శ్రీకాంత్ ఓబీసీ మోర్ చ జిల్లా కార్యదర్శి వల్లాల ప్రవీణ్ కుమారస్వామి శ్రీహరి చింతల రాజేందర్ రాకమ్ శ్రావణ్ దశరథం మహేష్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్త కష్టాలు

**కొల్చారం (మెదక్), నేటిధాత్రి:**
ఓ కార్యకర్తన్న
నువ్వు చేస్తున్న సేవకు సలాం
నాయకుని దగ్గర ఎప్పుడూ నువ్వు గులాం
నువ్వు లేనిదే వారి ప్రయాణం లేదే
వారి ప్రచారం కోసమై
ఊరూరూ తిరుగుతావు
ఊర్లోజనాలను పోగేస్తావు
పొద్దు పొడుపునుండి పొద్దుగూకే దాకా
నీ సేవను గుర్తించే వారే లేరే
నా నాయకుడు వస్తున్నాడు అని
ఊరిని సర్వాంగ సుందరంగా మార్చుతావు
నీ నాయకుడే నీకు దేవుడైపోయే
కుటుంబాన్నే లెక్కచేయవే
ఒక్క పిలుపుకే అతని చెంత చేరుతావు
ఎన్ని గొడవలైన ముందుండి పోరాడుతావు
వారికోసమే ప్రాణ త్యాగానికైనా సిద్ధపడతావు
నీ నాయకుడికి ఎనలేని సేవ చేస్తావే
వారి కార్ల వెంట పరుగెడతావే..
కానీ ఓ కార్యకర్తన్న?
చివరకు నీకు ఏది మిగిలింది
వారి విజయాల తర్వాత నువ్వు పరాయివాడివే
అయిదు సంవత్సరాల దాకా నీ అవసరమే లేదే
నీ నాయకుణ్ణి కలవాలన్న వాళ్ళ అనుమతి లేదే
ఆపద వస్తే నిన్ను ఆదుకునే నాదుడే లేడే
నువ్వు రోడ్డున పడ్డ పట్టించుకునే వాడే లేడే
ప్రచారం కోసం పస్తులున్న రోజులెన్ని
నీతో అవసరం వున్నవరకే నువ్వు
ఆ తర్వాత ఎవరివో కదా
సభలో కాలో,చేయో విరిగితే
ఒక్కసారి అయినా పరామర్శించెనా
ఒక్కటి గుర్తుంచుకో
ఎప్పుడు గుర్తురానీ నువ్వు ఐదు సంత్సరాలకు గుర్తుకు వస్తావు
కష్టం నీది సుఖం వారిది కదా
ఓ కార్యకర్త అన్న?
ఇకనైనా మేలుకో అన్న
నీ కుటుంబాన్ని సంతోషంగా వుంచుకో
ఎవరైనా నీ కుటుంబం తర్వాతే అని తెలుసుకో.

## ఎనగండ్ల క్రాంతి యువజన సంఘం ఆధ్వర్యంలో

# అంబేద్కర్ 133 వ జయంతి వేడుకలు

## అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న కొల్చారం ఎంపీపీ మంజుల కాశీనాథ్

**కొల్చారం (మెదక్), నేటిధాత్రి:**
కొల్చారం మండలం ఎనగండ్ల గ్రామంలో క్రాంతి యువజన సంఘం ఆధ్వర్యంలో బాబాసాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొల్చారం ఎంపీపీ మంజుల కాశీనాథ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీపీ మంజుల కాశీనాథ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన చేసి ,పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మంజుల కాశీనాథ్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలో జన్మించి ఎన్నో కష్టనష్టాలకు ఓర్చి ఉన్నత చదువులు చదివి ప్రపంచ మేధావుల్లో ఒకరిగా పేరుగాంచి ఆర్థికంగా,సామాజికంగా ఎంతో వెనుకబడిన అనగారిన వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం తన జీవితాంతం పోరాడి తన మేధా సంపత్తితో తొలి భారత క్యాబినెట్లో న్యాయశాఖ, మంత్రి



గా సామాజిక న్యాయం కోసం అనేక సంస్కరణలు తీసుకు వచ్చిన గొప్ప వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఆమె అన్నారు. ఆయన అడుగు జాడల్లో సామాజిక అభివృద్ధి కోసం అందరూ పాటుపడాలని అన్నారు. మహనీయుల జీవిత చరిత్ర నుంచి స్ఫూర్తి పొందాలని, అంబేద్కర్ యువతకు మార్గదర్శనం అన్నారు. దేశ ప్రజలందరికి సమాన ఓటు హక్కు కల్పించారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మంజుల కాశీనాథ్, క్రాంతి యువజన సంగం అధ్యక్షులు గోపాల్ మరియు మాజీ ఉప సర్పంచ్ సుమలత బాబు, సొసైటీ డైరెక్టర్ ప్రవీణ్ రెడ్డి, మాజీ సర్పంచ్ లక్ష్మి నర్సింహా గౌడ్, మన్నే సుభాష్, కొరబోయిన శివ ప్రసాద్, లింగం క్రాంతి యువజన సంఘం యువకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## చైన్ మెన్, కామ్, బిల్డర్ అయ్యప్ప సొసైటీ

# గోకుల్ ప్లాట్స్‌లో ఐలయ్య ఇష్టా రాజ్యం

**శేరిలింగంపల్లి, నేటిధాత్రి :**
టీపీఎస్ అధికారులు లేకపోవడంతో చైన్ మెన్లు, కింగ్ మేకర్ల అవతారమెత్తారు. చందానగర్ లో వీరు ఆడిందే ఆట..పాడిందే పాటన్న చందనంగా మారిపోయింది. చందానగర్ సర్కిల్ లిమిట్స్ లో ప్రతీరోజు అనేక చోట్ల కొత్త భవనాలు,అదనపు బిల్డింగ్స్ నిర్మాణాలు,సెల్లార్ల కన్స్ట్రక్షన్స్ జరుగుతుంటాయి. అయితే ఎక్కడ కొత్త నిర్మాణాలు ప్రారంభమైనా అక్కడ ఈ చైన్ మెన్లు, ఉద్యోగులు గద్దల్లా వాలిపోవడం పరిపాటిగా మారిపోయింది. భవన నిర్మాణ యాజమానులు వీరికి అడిగినంత ఇస్తే కానీ,అస్సలు ఊరుకోవడం లేదనే విమర్శలు వెల్లువెత్తున్నాయి. జీరో పర్మిషన్‌కు ఎంత చెల్లించాలి,అదనపు ఫోర్స్ కన్స్ట్రక్షన్‌కు ఎంత ముట్టజెప్పాలి.. కొత్త భవనాల నిర్మాణాలకు ఎంత చెల్లించాలి అనే విషయాలపై వీరే ఓ ధరను నిర్ణయించేస్తున్నారు. ఒకవేళ వీరు చెప్పినంత ఇవ్వకుంటే వెంటనే ఉన్నతాధికారులకు సదరు నిర్మాణ యాజమానుల వివరాలను చేరవేసి పనులను నిలిపివేయిస్తున్నారనే




విమర్శలున్నాయి. ఫైర్ సెఫ్టీ,సెట్ బ్యాక్,ఇతరత్రా కారణాలు చెప్పి నిర్మాణాలు నిలుపుదల చేయిస్తున్నారు. ఈ విషయంలో చైన్ మెన్లు, ఉద్యోగులకు ఉన్నతాధికారుల నుంచి అండదండలు పుష్కలంగా అందుతున్నట్లు తెలుస్తోంది. ఉన్నతాధికారులు ఇచ్చిన సపోర్టుతోనే ఈ అవినీతి చేప పిల్లలు రెచ్చిపోతున్నట్లు సమాచారం. రోజు వారిగా బిల్డింగ్ నిర్మాణ యాజమానుల దగ్గర వసూల్ చేసుకొచ్చిన అవినీతి సోమ్మును పై అధికారులకు వారి వారి స్థాయిలను బట్టి ఎవరి ముల్లే వారికి అప్పజెబుతున్నట్లు తెలుస్తోంది. చందానగర్ సర్కిల్-21 లిమిట్స్ లో వీరి ఆగడాలకు అడ్డూ-అదుపులేని పరిస్థితి దాపురించింది. ఈ వ్యవహారాలపై పలుమార్లు పత్రికల్లో వార్తలు వచ్చినా..ఉన్నతాధికారులు పట్టించుకోకపోవడం గమనార్హం. అయితే వీరి లీలలను భరించలేని పబ్లిక్ మాత్రం మున్సిపల్ అధికారులపై దుమ్మెత్తిపోస్తున్నారు.

## సీడీపీఓకు వినతిపత్రం అందజేసిన

# అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్

**చెన్నూర్, నేటిధాత్రి:**
అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ( సిఐటియు ) ఆధ్వర్యంలో రిటర్మెంట్ ఆర్ సి బెనిఫిట్స్ పైన రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జీవోను తక్షణమే ఉపసంహరించుకోవాలని, గత ప్రభుత్వం ఇచ్చిన హామీల ప్రకారం టీచర్స్ రెండు



లక్షలు, హెల్పర్ కు లక్ష రూపాయలు 60 సంవత్సరాలు దాటిన వారికి వీడిఎస్ సౌకర్యం కల్పిస్తూ కొత్త జీవో జారీ చేయాలని కోరుతూ సిడిపిఓ కి వినతి పత్రం అందజేయడంజరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియూ నాయకులు నగేష్ , అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ ప్రవీణ, పద్మావతి, శారద, మణిమాల,విజయలక్ష్మి, భారతి,లలిత,సురేఖ, సావిత్రి, రాజు భాయ్,హేమలత, సుగుణ,ఈశ్వరి,సునీత తదితరులు పాల్గొన్నారు.

# లోక్ సభ ఎన్నికల చరిత్రలోనే

## తొలి విడతలో రికార్డు స్థాయిలో పట్టుబడిన నగదు

**దేస్క్, నేటిధాత్రి:**

ఎన్నికల సమయంలో రాజకీయ నాయకులు ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తుంటారన్న విషయం తెలిసిందే. తమ గెలుపుకోసం ఓటర్లకు డబ్బు, మద్యం, మాదక ద్రవ్యాలు, బంగారం, వెండి, ఖరీదైన వస్తువులను ఇస్తుంటారు. ఇలా చేయడం రాజ్యాంగ విరుద్ధం. దీంతో కేంద్ర ఎన్నికల సంఘం ప్రలోభాలను కట్టడి చేసేందుకు తమ వంతు ప్రయత్నిస్తుంటుంది. ఈసీ ప్రతి రాష్ట్రంలో ఎన్నికల ఫ్లయింగ్ స్క్వాడ్స్‌ను ఏర్పాటు చేసి తనిఖీలు నిర్వహిస్తూ.. డబ్బు, మద్యం రవాణాను కట్టడి చేస్తుంటుంది. ఈ క్రమంలో దేశంలో ఎన్నికల సమయంలో కట్టల కొద్దీ నగదు, మద్యం, మాదక ద్రవ్యాలు పట్టుపడుతుంటాయి. అయితే ఈ సారి మాత్రం రికార్డు స్థాయిలో రికవరీ జరిగింది. గత 75 ఏళ్ల లోక్‌సభ ఎన్నికల చరిత్రలోనే అత్యధిక మొత్తం 2024 ఎన్నికల సమయంలో పట్టుబడినట్లు కేంద్ర ఎన్నికల సంఘం తాజాగా వెల్లడించింది. ఈసీఐ వెల్లడించిన డేటా ప్రకారం.. మార్చి 1వ తేదీ నుంచి ఏప్రిల్ 13వ తేదీ వరకు తొలి విడతలో డబ్బు, మద్యం, బంగారం, ఇతర వస్తువుల రూపంలో మొత్తం రూ. 4,650 కోట్లు రికవరీ అయ్యింది. అంటే సగటున రోజుకు రూ. 100 కోట్ల మేర రికవరీ జరిగినట్లు. ఇందులో నగదు రూ. 395.39 కోట్లు కాగా, బంగారం, వెండి వంటి విలువైన లోహాల రూపంలో రూ. 562.10 కోట్లు రికవరీ చేసినట్లు ఈసీ తెలిపింది. అలాగే రూ. 489.31 కోట్ల విలువ చేసే 3.58 కోట్ల లీటర్ల మద్యం పట్టుపడినట్లు పేర్కొంది. ఈ ఏడాది మొత్తం రికవరీలో సింహభాగం మాదకద్రవ్యాలదే కావడం గమనార్హం. రూ. 4,650 కోట్ల రికవరీలో 45 శాతం మేర మాదక ద్రవ్యాలే ఉన్నట్లు ఈసీ తెలిపింది. మొత్తంగా రూ. 2,068.85 కోట్ల విలువ చేసే డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించింది. 2019 ఎన్నికల సమయంలో రూ. 1,279.9 కోట్ల విలువైన డ్రగ్స్ పట్టుబడ్డాయి. ఇక టీవీలు, ఫ్రిడ్జిలు, మొబైల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ గృహోపకరణాలు, బహుమతుల రూపంలో రూ. 1,142.49 కోట్ల మేర స్వాధీనం చేసుకున్నట్లు ఈసీ వివరించింది. 75 ఏళ్ల లోక్‌సభ ఎన్నికల చరిత్రలో ఇదే అత్యధిక మొత్తం అని ఈసీఐ తన డేటాలో వెల్లడించింది. గత లోక్‌సభ ఎన్నికల సమయంలో రూ. 3,475 కోట్లకు పైగా పట్టుబడింది. గత ఎన్నికల సమయంలో పట్టుబడిన దానితో పోలిస్తే ఇది 34 శాతం అధికమని తెలిపింది. సమగ్ర ప్రణాళిక, సంయుక్త కార్యాచరణ, దర్యాప్తు సంస్థలు, భద్రతా






బలగాల మధ్య సమన్వయంతో పాటు పౌరుల సహకారంతోనే ఇంత పెద్ద మొత్తంలో స్వాధీనం చేసుకోగల్గుతున్నామని ఈసీ ఒక ప్రకటనలో పేర్కొంది. ఇక దేశవ్యాప్తంగా ఇప్పటి వరకు వివిధ రూపాల్లో ఈసీ స్వాధీనం చేసుకున్న మొత్తం రూ. 4,658 కోట్లలో రాజస్థాన్ తొలి స్థానంలో నిలిచింది. ఆ రాష్ట్రంలో మార్చి 1వ తేదీ నుంచి ఏప్రిల్ 13వ తేదీ వరకూ మొత్తం రూ. 778.52 కోట్లు స్వాధీనం చేసుకుంది. ఆ తర్వాత రూ. 605 కోట్లతో గుజరాత్ తర్వాతి స్థానంలో నిలిచింది. ఇక తమిళనాడులో రూ. 460.8 కోట్లు, మహారాష్ట్రలో రూ. 431.3 కోట్లు, పంజాబ్‌లో రూ. 311.8 కోట్లు పట్టుబడింది. తెలుగు రాష్ట్రాల్లో తెలంగాణ నుంచి రూ. 121.84 కోట్ల మేర రికవరీ చేసుకోగా, ఆంధ్రప్రదేశ్ నుంచి రూ. 125.97 కోట్లు స్వాధీనం చేసుకున్నట్టు ఈసీ గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ఎన్నికల అక్రమాలు, అవకతవకల్లో అత్యల్పంగా లద్దాక్, లక్షద్వీప్ ప్రాంతాలు నిలిచాయి. 2024 లోక్‌సభ ఎన్నికలు మొత్తం ఏడు విడతల్లో జరగనున్న విషయం తెలిసిందే. తొలి ఫేజ్ ఎన్నికలు ఏప్రిల్ 19న ప్రారంభం కానున్నాయి. ఏప్రిల్ 26న రెండో విడత, మే 7న మూడో విడత, మే 13న నాలుగో విడత, మే 20న ఐదో విడత, మే 25న ఆరో విడత, జూన్ 1న ఏడో విడత ఎన్నికలు జరగనున్నాయి. ఇక తొలి ఫేజ్‌లోనే ఇంత మొత్తంలో నగదు రికవరీ కావడం గమనార్హం. ఎన్నికలు ముగిసే సరికి ఇంకా పెద్ద మొత్తంలో నగదు పట్టుబడే అవకాశం లేకపోలేదు. ఇప్పుడు ఈ అంశం దేశవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశమవుతోంది.

## ఆ రెండు దేశాల మధ్య 45 ఏండ్ల వైరం!

**టెల్ అవీవ్, నేటిధాత్రి:**



ఇరాన్–ఇజ్రాయెల్ మధ్య శత్రుత్వం ఈ నాటిది కాదు. దాదాపు అర్థ శతాబ్దం క్రితమే ఈ రెండు దేశాల మధ్య వైరం ప్రారంభమైంది. గతంలో అమెరికాతో జతకట్టిన పహ్లవీ రాజవంశం 1979లో ఇరాన్ విప్లవంతో అధికార పీఠాన్ని కోల్పోయింది. అనంతరం ఇరాన్ పాలనా పగ్గాలను చేపట్టిన అయతుల్లా ఖమేనీ వర్గం అమెరికా పట్ల దేశ వైఖరిని మార్చేసింది. అమెరికాను 'మహా సాతాను'గా, ఇరాన్ చివరి చక్రవర్తి మొహమ్మద్ రెజా పహ్లవీకి మద్దతు తెలుపుతున్న ఇజ్రాయెల్‌ను 'చిన్న సాతాను'గా అభివర్ణించింది. నాటి నుంచి టెహ్రాన్–టెల్ అవీవ్ మధ్య శత్రుత్వం క్రమంగా పెరగడంతో ఇరాన్ అణు కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు ఇజ్రాయెల్ ప్రయత్నిస్తున్నదని ఖమేనీ ఆరోపించారు. దీంతో దశాబ్దాల నుంచే రెండు దేశాలు పరస్పరం దాడులు చేసుకుంటున్నాయి. కానీ, ఆ దాడుల్లో తమ ప్రమేయం లేదని రెండు దేశాలు ఖండించడంతో ఈ సంఘర్షణను 'షాడో వార్' అని పిలవడం మొదలుపెట్టారు. ఈ షాడో వార్‌కు లెబనాన్, సిరియా యుద్ధవేదికలుగా ఆవిర్భవించాయి. లెబనాన్ భూభాగం నుంచి ఇజ్రాయెల్‌పై దాడులు చేస్తున్న హెజ్బొల్లా గ్రూపునకు ఇరాన్ అండగా నిలిచింది. మరోవైపు సిరియా భూభాగంలో ఇజ్రాయెల్ వైమానిక దాడులకు దిగడంతో సిరియా అధ్యక్షుడు బషర్ అల్ అసద్‌కు కూడా ఇరాన్ మద్దతు తెలిపింది. ఈ క్రమంలో 1967 యుద్ధం తర్వాత సిరియాలోని గోలన్ హైట్స్‌ను ఇజ్రాయెల్ ఆక్రమించుకున్నది. నాటి నుంచి సిరియా, లెబనాన్‌పై దాడులు జరిపేందుకు గోలన్ హైట్స్‌ను ఇజ్రాయెల్ ఉపయోగించుకుంటున్నది. ఇజ్రాయెల్‌పై హమాస్ దాడితో నిరుడు అక్టోబర్ 7న ఇజ్రాయెల్‌పై హమాస్ జరిపిన భీకర దాడుల్లో తమ పాత్ర లేదని ఇరాన్ బహిరంగంగా ప్రకటించినప్పటికీ ఇజ్రాయెల్ నగరాలపై హమాస్ దాడిని స్వాగతించింది. ఆ వెంటనే గాజా స్ట్రిప్‌పై ఇజ్రాయెల్ ప్రతిదాడులకు దిగడంతో ఇప్పటి వరకు 33 వేల మందికిపైగా పాలస్తీనియన్లు మృతిచెందినట్టు ఐక్యరాజ్య సమితి అంచనాలు స్పష్టం చేస్తున్నాయి. మరోవైపు హమాస్‌కు మద్దతుగా లెబనాన్ నుంచి హెజ్బొల్లా దళాలు ఇజ్రాయెల్‌పై రాకెట్ దాడులు చేస్తున్నాయి. ఈ క్రమంలో ఈ నెల 1న ఇజ్రాయెల్‌కు చెందినవిగా అనుమానిస్తున్న కొన్ని యుద్ధ విమానాలు సిరియాలోని ఇరాన్ రాయబార కార్యాలయంపై బాంబు దాడి చేశాయి. ఈ దాడిలో సీనియర్ కమాండర్లు సహా ఏడుగురు అధిదారులు మృతి చెందినట్టు ఇరాన్ వెల్లడించింది. దీనికి ప్రతీకారం తీర్చుకోవడంలో భాగంగానే తాజాగా ఇజ్రాయెల్‌పై డ్రోన్లు, క్షిపణులతో దాడులు జరిపింది.

## ఇండోనేషియాలో కొండచరియలు విరిగి 18 మంది మృతి

**ఇండోనేషియా, నేటిధాత్రి:**

లోని సులవేసి దీవుల్లో కొండచరియలు విరిగిపడ్డాయి. ఈ ఘటనలో 18 మంది మృతిచెందినట్లు తెలుస్తోంది. మట్టిదిబ్బలు కూలిపోవడంతో మరణాల సంఖ్య పెరిగింది. ప్రస్తుతం రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది. ఆచూకీ లేని వారి కోసం అన్వేషిస్తున్నారు. మకాలే గ్రామంలో ఆదివారం సుమారు 14 మంది మృతదేహాలను గుర్తించారు. దట్టమైన పొగ మంచు, వర్షం వల్ల రెస్క్యూ ఆపరేషన్ మందగించినట్లు అధికారులు తెలిపారు. తానా తొరాజా ప్రాంతంలో ఏకధాటిగా వర్షం కురుస్తోంది. వారం



రోజుల నుంచి కురుస్తున్న వర్షాల వల్ల కొండచరియలు విరిగిపడుతున్నాయి.

## రాహుల్ గాంధీ హెలికాప్టర్‌ను తనిఖీ చేసిన అధికారులు

**దేస్క్, నేటిధాత్రి:**

కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ కి చెందిన హెలికాప్టర్‌ను ఎన్నికల సంఘం అధికారులు తనిఖీ చేశారు తమిళనాడు నీలగిరి జిల్లాలో రాహుల్ కోసం వచ్చిన హెలికాప్టర్‌ను క్షుణ్ణంగా పరిశీలించారు. రాహుల్ గాంధీ సోమవారం ఉదయం తమిళనాడు నీలగిరి జిల్లా నుంచి తన సొంత నియోజకవర్గమైన కేరళలోని వయనాడ్‌కు వెళ్తున్నారు. ఆయన్ని తీసుకెళ్లేందుకు హెలికాప్టర్ వచ్చింది. దీంతో ఎన్నికల ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు అక్కడికి చేరుకొని హెలికాప్టర్‌ను తనిఖీ చేసినట్లు స్థానిక పోలీసులు తెలిపారు. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో అధికారులు పలు వాహనా



లను తనిఖీ చేస్తున్న విషయం తెలిసిందే. ఓటర్లకు పంచిపెట్టేందుకు డబ్బు, మద్యం, గిఫ్టులు వంటివి తీసుకెళ్తారన్న అనుమానంతో ప్రజా రవాణాతోపాటు అధికారుల వాహనాలను కూడా ఫ్లయింగ్ స్క్వాడ్ తనిఖీలు చేస్తుంటుంది. ఇందులో భాగంగానే ఇవాళ రాహుల్ గాంధీ హెలికాప్టర్‌ను అధికారులు తనిఖీ చేశారు.

## కుప్పకూలిన రెండంతస్తుల భవనం శిథిలాల కింద 25 మంది..!



**దేస్క్, నేటిధాత్రి:**

ఉత్తరప్రదేశ్‌లోని ముజఫర్‌నగర్ జిల్లాలో నిర్మాణంలో ఉన్న రెండు అంతస్తుల భవనం కుప్పకూలింది. ఈ ఘటనలో ఇద్దరు మరణించారు. మరో 17 మందికి తీవ్ర గాయాలయ్యాయి. శిథిలాల కింద మరో 25 మంది కూలీలు చిక్కుకుని ఉన్నారని స్థానికులు చెబుతున్నట్లు అధికారులు వెల్లడించారు. కాగా, భవనం కూలిన ఘటనకు సంబంధించిన సమాచారం అందిన వెంటనే అధికారులు ఘటనా ప్రాంతానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. శిథిలాల కింద ఉన్న పలువురు కూలీలు బయటకు తీసి ఆస్పత్రికి తరలించారు. వారిలో ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. జనసత్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. భవనంలో కూలీలు పనిచేస్తుండగా ఒక్కసారిగా కూలిపోయింది. కాగా, ఘటనపై ముఖ్యమంత్రి యోగీ ఆదిత్యనాథ్ స్పందించారు. సహాయక చర్యలను దగ్గరుండి పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు.

## మిస్సైల్, డ్రోన్లను అడ్డుకున్న ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్

**న్యూఢిల్లీ, నేటిధాత్రి:**

వందల సంఖ్యలో డ్రోన్లు, క్షిపణులతో ఇజ్రాయిల్‌పై ఇరాన్ అటాక్ చేసిన విషయం తెలిసిందే. డ్రోన్లు, క్షిపణులను ఇజ్రాయిల్ ధీటుగా కూల్చివేసింది. దానికి సంబంధించిన వీడియోను ఇజ్రాయిల్ రిలీజ్ చేసింది. సుమారు 300 వరకు డ్రోన్లు, క్షిపణులను ఇరాన్ వదలినట్లు తెలుస్తోంది. దాంట్లో 99 శాతం ఆయుధాలను తాము అడ్డుకున్నట్లు ఇజ్రాయిల్ చెప్పింది. అమెరికా, జోర్డాన్, బ్రిటన్‌తో పాటు ఇతర దేశాల సహకారంతో ఆ దాడిని నిలువరించినట్లు ఇజ్రాయిల్ ఆర్మీ వెల్లడించింది. ఏరియల్ డిఫెన్స్ సిస్టమ్(%ూవతీఱఙ్రీ ఱవ-టవఅంవ ాఎర్వఎ%)కు చెందిన ఆపరేషనల్ ఫుటేజ్‌ను ఐడీఎఫ్ దళాలు రిలీజ్ చేశాయి. ఎక్స్ అకౌంట్‌లో ఆ వీడియోను పోస్టు చేశాయి. 170 డ్రోన్లు, 30 క్రూయిజ్ మిస్సైళ్లు, 120 బాలిస్టిక్ మిస్సైళ్లను ఇరాన్ లాంచ్ చేసిందని



ఇజ్రాయిల్ మిలిటరీ పేర్కొన్నది. అయితే ఇజ్రాయిల్ వద్ద ఉన్న ఐరన్ డోమ్ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్ ఆ రాకెట్లను అడ్డుకుంటోంది. 2011లో తొలిసారి దీన్ని ఆపరేషన్‌లోకి తీసుకువచ్చారు. ఐరన్ డోమ్‌తో యారో లాంటి మిస్సైల్ డిఫెన్స్ సిస్టమ్ కూడా ఇజ్రాయిల్ వద్ద ఉన్నది. యారో సిస్టమ్‌తో బాలిస్టిక్ మిస్సైళ్లను అడ్డుకుంటున్నారు. మీడియం రేంజ్ రాకెట్లను అడ్డుకునేందుకు డేవిడ్స్ స్లింగ్ లాంటి డిఫెన్స్ సిస్టమ్ కూడా ఇజ్రాయిల్ వద్ద ఉన్నది.

## కోటా హాస్టల్‌లో భారీ అగ్నిప్రమాదం 8 మంది విద్యార్థులకు గాయాలు

**దేస్క్, నేటిధాత్రి:**

పోటీ పరీక్షల శిక్షణకు కేంద్రమైన రాజస్థాన్ కోటాలోని ఓ హాస్టల్ లో భారీ అగ్నిప్రమాదం చోటు చేసుకుంది కున్హారి పోలీస్ స్టేషన్ పరిధిలోని ల్యాండ్‌మార్క్ సిటీ ప్రాంతంలో ఉన్న ఆదర్శ్ రెసిడెన్సీ బాయ్స్ హాస్టల్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో 8 మంది విద్యార్థులు గాయపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హాస్టల్ గ్రౌండ్ ఫ్లోర్‌లో ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్‌లో షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగాయి. మంటలు నిమిషాల్లోనే హాస్టల్‌లోని మూడు అంతస్తులకు వ్యాపించాయి. ప్రమాద సమయంలో హాస్టల్‌లోని 61 గదుల్లో సుమారుగా 75 మంది విద్యార్థులు ఉన్నారు. వారంతా ఈ ఘటనలో ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు. ప్రమాదం నుంచి తప్పించుకునేందుకు పరుగులు తీశారు. మరికొంతమంది మొదటి, రెండో అంతస్తుల్లోని బాల్కనీ నుంచి కిందకు దూకారు. ఈ ఘటనలో మొత్తం 8 మంది విద్యార్థులు గాయపడ్డారు. సమాచారం అందుకున్న



పోలీసులు వెంటనే ఘటనాస్థలికి చేరుకొని గదుల్లో చిక్కుకున్న కొందరు విద్యార్థులను రక్షించారు. అగ్నిమాపక యంత్రాలు సుమారు మూడు గంటల పాటు శ్రమించి మంటలను అదుపులోకి తెచ్చాయి. గాయపడిన విద్యార్థులను పోలీసులు స్థానిక ఆసుపత్రులకు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు కోటా సిటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అమృత దుహాన్ తెలిపారు. మరోవైపు ఈ ఘటనతో కోటా జిల్లా యంత్రాంగం అప్రమత్తమైంది. భద్రతా చర్యలను పాటించకపోవడంతో సదరు హాస్టల్‌ను సీల్ వేయాలని ఆదేశించింది. అదేవిధంగా ఫైర్ సేఫ్టీ మార్గదర్శకాలను పాటించనందున కోటా నార్త్‌లోని దాదాపు 2,200 హాస్టళ్లకు ఇప్పటికే అధికారులు నోటీసులు పంపారు. ఆయా హాస్టళ్లపై త్వరలో చర్యలు తీసుకోనున్నట్లు ఓ అధికారి తెలిపారు.

## హెలికాప్టర్లు, ప్రైవేట్ జెట్లకు భలే గిరాకీ ఎన్నికల వేళ 40 శాతం పెరిగిన డిమాండ్



**న్యూఢిల్లీ, నేటిధాత్రి:**

లోక్‌సభ ఎన్నికల వేళ చార్టర్డ్ విమానాలు, హెలికాప్టర్లకు డిమాండ్ 40% మేరకు పెరిగింది. దీనివల్ల ఆపరేటర్లకు సుమారు 15–20% అధిక ఆదాయం లభించనుంది. ఈ రంగంలోని నిపుణులు తెలిపిన వివరాల ప్రకారం, చార్టర్డ్ సర్వీసులకు గంటకు కొంత నిర్ణీత మొత్తాన్ని వసూలు చేస్తారు. ఈ ధరలు కూడా పెరిగిపోయాయి. విమానానికి గంటకు రూ. 4.5 లక్షల నుంచి రూ. 5.25 లక్షల వరకు వసూలు చేస్తున్నారు. రెండు ఇంజిన్ల హెలికాప్టర్‌కు గంటకు రూ. 1.5 లక్షల నుంచి రూ. 1.7 లక్షల వరకు తీసుకుంటున్నారు. హెలికాప్టర్లకు సాధారణ రోజుల్లో ఉండే డిమాండ్ కన్నా ఎన్నికల సమయంలో దాదాపు 25% డిమాండ్ పెరిగింది. అయితే డిమాండ్‌కు సరిపడినన్ని విమానాలు, హెలికాప్టర్లు అందుబాటులో లేవని రోటరీ వింగ్ సొసైటీ ఆఫ్ ఇండియా ప్రెసిడెంట్ (వెస్టర్న్ రీజియన్) కెప్టెన్ ఉదయ్ గెల్లి చెప్పారు. చార్టర్డ్ విమానాలకు మునుపటి ఎన్నికల కంటే ఈసారి 40 శాతం డిమాండ్ పెరిగిందని బిజినెస్ ఎయిర్‌క్రాఫ్ట్ ఆపరేటర్స్ అసోసియేషన్ ఎండీ కెప్టెన్ ఆర్‌కే బాలి తెలిపారు.

## తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుంది

## ఇరాన్‌కు ఇజ్రాయెల్ స్ట్రాంగ్ వార్నింగ్

**దేస్క్, నేటిధాత్రి:**

ఇరాన్‌కు ఇజ్రాయెల్ మరోసారి స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చింది. సమయం వచ్చినప్పుడు ఇరాన్ తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుందని హెచ్చరించింది. ఇజ్రాయెల్‌పై ఇరాన్ ఇటీవల డ్రోన్‌లు, మిస్సైళ్లతో దాడిచేసింది. ఈ దాడిని బ్రిటన్, అమెరికా, ఫ్రాన్స్ దేశాల సహకారంతో ఇజ్రాయెల్ తిప్పికొట్టింది. ఆ తర్వాత ఇరాన్‌కు హెచ్చరికలు చేసింది. ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు కూడా ఇరాన్ దాడులను ఎదుర్కొనేందుకు తాము సిద్ధంగా ఉన్నామని ఆదివారం వ్యాఖ్యానించారు. తాజాగా ఇజ్రాయెల్ మంత్రి బెన్నీ గాంట్జ్ కూడా సరైన సమయంలో ఇరాన్ మూల్యం చెల్లించేలా చేస్తామని హెచ్చరించారు. కాగా, సిరియాలోని తమ రాయబార కార్యాలయంపై ఇజ్రాయెల్ చేసిన దాడులకు ప్రతీకారంగానే తాము ఆ దేశంపై దాడి చేయాల్సి వచ్చిందని, మమ్మల్ని మేం కాపాడుకునే హక్కు మాకు



ఉందని ఇరాన్ ప్రతినిధి ఐక్యరాజ్యసమితికి తెలిపాడు. ఇదిలావుంటే మాపై డ్రోన్‌లు, మిస్సైళ్లతో దాడులు చేసిన ఇరాన్‌పై భద్రతామండలి ఆంక్షలు విధించాలని ఐరాసను ఇజ్రాయెల్ కోరింది. ఇంతటితో ఇజ్రాయెల్‌పై మా ఆపరేషన్ ముగిసిందని, వాళ్లు మళ్లీ మమ్మల్ని రెచ్చగొడితే పరిణామాలు ఇంతకంటే తీవ్రంగా ఉంటాయని ఐరాసలో ఇరాన్ పేర్కొంది. ఇదిలావుంటే ఇరాన్‌పై చేసే ప్రతీకార దాడులకు తాము ఎలాంటి సైనిక సాయం అందించబోమని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ఇజ్రాయెల్ ప్రధాని బెంజామిన్ నెతన్యాహుకు తెలియజేశాడు. ఇరాన్, ఇజ్రాయెల్ వివాదంపై భారత్ కూడా స్పందించింది. రెండు దేశాల మధ్య సమస్యను చర్చలతో పరిష్కరించుకోవాలని సూచించింది. తాము పరిస్థితి పర్యవేక్షిస్తున్నామని పేర్కొంది.

## నీటి కోసం గొడవ.. పొరుగింటి మహిళను చంపిన బాలిక

**న్యూఢిల్లీ, నేటిధాత్రి:**

పంపు నుంచి నీటిని పట్టుకునే విషయంపై రెండు కుటుంబాల మధ్య గొడవ జరిగింది. ఈ నేపథ్యంలో 15 ఏళ్ల బాలిక పొరుగింటి మహిళను కత్తితో పొడిచి చంపింది. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు ఆ బాలికను అరెస్ట్ చేశారు. దేశ రాజధాని ఢిల్లీలో ఈ సంఘటన జరిగింది. ఫార్ష్ బజార్ ప్రాంతంలో శుక్రవారం రాత్రి వేళ కామన్ ట్యాప్ నుంచి తాగు నీరు నింపుకునే సమయంలో 34 ఏళ్ల సోనీ, ఆమె భర్త సత్బీర్ కలిసి పొరుగింటి వారితో గొడవ పడ్డారు. వాగ్వాదం సందర్భంగా 15 ఏళ్ల బాలిక చేతిని సోనీ మెలితిప్పింది. కాగా, ఈ సంఘటన నేపథ్యంలో ఆ బాలిక, ఆమె తల్లి మరోసారి సోనీ, ఆమె భర్తతో



గొడవపడ్డారు. ఈ సందర్భంగా ఆ బాలిక సోనీని కత్తితో పొడిచింది. ఆమె చేయి, కడుపుపై కత్తి గాయాలయ్యాయి. ఆందోళన చెందిన సోనీ భర్త వెంటనే పోలీసులకు, అంబులెన్స్‌కు ఫోన్ చేశాడు. సోనీని ఆసుపత్రికి తరలించగా ఆమె మరణించినట్లు డాక్టర్లు తెలిపారు. మరోవైపు పోలీసులు ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పొరుగింటి మహిళను కత్తితో పొడిచి చంపిన 15 ఏళ్ల బాలికను ఆదివారం అరెస్ట్ చేశారు. జువైనల్ కేంద్రానికి ఆమెను తరలించారు.

## అప్పు తిరిగి చెల్లించలేదని స్పోర్ట్స్ కారును తగలబెట్టిన దుండగులు

**హైదరాబాద్, నేటిధాత్రి:**

తీసుకున్న అప్పు తిరిగి చెల్లించలేదని చెప్పి.. బాధితుడి స్పోర్ట్స్ కారును దుండగులు తగలబెట్టారు. ఈ ఘటన హైదరాబాద్‌లోని పహాడిషరీఫ్ పోలీసు స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. అయితే ఓ వ్యక్తి తనకు అవసరం ఉండి మరొకరి వద్ద అప్పుగా డబ్బులు తీసుకున్నాడు. కానీ సకాలంలో ఆ అప్పు తిరిగి చెల్లించలేకపోయాడు. దీంతో ఇరు వర్గాల మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. అప్పుగా ఇచ్చిన డబ్బులు చెల్లించడం లేదని చెప్పి.. బాధితుడి స్పోర్ట్స్ కారును అడ్డుకున్నారు. అనంతరం ఆ కారుకు నిప్పంటించారు. కారు మంటల్లో పూర్తిగా కాలిపోయింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.



# అమ్మవారి ఆలయంలో అధిక ధరకు టెంకాయల చలామణి

➢సోయి లేకుండా వ్యవహరిస్తున్న సంభంధిత అధికారులు.

➢టాప్ లేపిన టెంకాయ ధర..




**మహబూబ్ నగర్ జిల్లా, నేటిధాత్రి:**
అయ్యో మెసమ్మ మీ మొక్కుబడి తీర్చుకోవడానికి మేము వస్తే.. ఇక్కడ టెంకాయల విక్రయదారులు ధరకు మించి వసూళ్లు చేస్తూ మా చేతికి కుళ్లిన టెంకాయలు ఇస్తున్నారమ్మ అంటూ భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళ్తే మహబూబ్ నగర్ జిల్లా కేంద్రానికి 10 కిలోమీటర్ల దూరంలో ఉన్న పర్వతాపూర్ మైసమ్మ ఆలయనికి ప్రతి ఆది మంగళ గురువారాలలో అమ్మవారిని దర్శించుకునేందుకు జిల్లా నలుమూలల నుంచి కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు లక్షలాదిగా తరలివస్తున్నారు. భక్తుల అవసరాలను సొమ్ము చేసుకునేందుకు ఒకవైపు వ్యాపారులు, మరోవైపు దళారులు మోసానికి పాల్పడుతున్నారు. భక్తులను నిలువునా దోపిడీ చేస్తున్నారు. ఆలయానికి వచ్చే ప్రతి ఒక్క భక్తులు అమ్మవారి కి కొబ్బరికాయ కొట్టి మొక్కలు చెల్లించుకోవడం ఆనవాయితీ. జాతరలో టెంకాయల విక్రయ టెండర్లను దక్కించుకున్న కాంట్రాక్టర్ తన కడుపు చల్లగుండ టెంకాయలతో పాటు కుళ్లిపోయిన టెంకాయలను సైతం భక్తులకు అంటగడుతున్నాడు. ఒక టెంకాయ 25 రూపాయలకు విక్రయించాల్సి ఉండగా 30 రూపాయలకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నాడు. కానీ టెండర్ దారులు ఒక్క టెంకాయ ఇవ్వకుండా రెండు టెంకాయలు కట్టబెట్టి 60 రూపాయలు వసూలు చేస్తున్నారు.దుకాణదారులు విక్రయించే టెంకాయలలో రెండు మూడింటిలో ఒకటి కుళ్లిపోయి ఉంటున్నట్లుగా భక్తులు గుర్తించారు. ఈ విషయాన్ని ఆలయ కమిటీ సభ్యులు, అధికారులకు భక్తులు ఫిర్యాదు చేశారు. మంచి టెంకాయలే అమ్ముతానని హామీ ఇచ్చి మళ్లీ కుళ్లిపోయిన టెంకాయలే విక్రయిస్తున్నాడు. అధికారుల ఆదేశాలను ఏమాత్రం పట్టించుకోకుండా ఇష్టం వచ్చినట్లుగా కుళ్లిన టెంకాయలను అధిక ధరలకు విక్రయిస్తున్నా ఆలయ సీఈవో అధికారులు చర్యలు తీసుకోకపోవడం ఏమిటనీ భక్తులు మండిపడుతున్నారు. ఆలయ పరిసరాల్లో అక్కడక్కడ కుళ్లిపోయిన టెంకాయలు కుప్పలు తిప్పలుగా పడి ఉంటున్నాయి. అధికారులు ఈ విషయంపై దృష్టి సారించి నాణ్యతతో కూడిన టెంకాయల విక్రయాలు అధిక ధరలు వసూలు చేయకుండా చర్యలు తీసుకోవాలని భక్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఎంపీపీగా జవ్వాజి హరీష్ ఏకగ్రీవం



**రామడుగు, నేటిధాత్రి:**
కరీంనగర్ జిల్లా రామడుగు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ ఎన్నికపై డిఆర్డీవో శ్రీధర్ ఎన్నికలు నిర్వహించారు. ఈఎన్నికల్లో ఎంపీపీ పదవికి జవ్వాజి హరీష్ మాత్రమే కాంగ్రెస్ పార్టీ బీఫాంతో నామినేషన్ దాఖలు చేయడంతో రామడుగు మండల ప్రజా పరిషత్ అధ్యక్షునిగా జవ్వాజి హరీష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని డిఆర్డీవో తెలిపారు. మొత్తం పద్నాలుగు మంది ఎంపీటీసీ సభ్యులు హాజరు కావాల్సి ఉండగా



వెలిచాల గ్రామానికి చెందిన ఎంపీటీసీ సభ్యురాలు గతంలోనే రాజీనామా చేయగా మరో ఇద్దరు ఎంపీటీసీ సభ్యులు గైర్హాజరయ్యారు. మిగిలిన పదకొండు మంది సభ్యులతో ఎన్నికలు నిర్వహించగా జవ్వాజి హరీష్ ను ఏకగ్రీవంగా ఎన్నికోవడంతో, హరీష్ కు నియామక పత్రాన్ని డిఆర్డీవో అందజేశారు. ఎంపిక అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నమస్కరించి హరీష్ ఎంపిపిగా బాధ్యత లు స్వీకరించారు. ఈసంద ర్భంగా చోప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం హాజరై హరీష్ ను అభినందిం చారు. ఎంపిపి హరీష్ మాట్లాడుతూ రామడుగు మండల పరిషత్ అధ్య క్షుడిగా నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్న అన్ని పార్టీల సహచర ఎంపిటిసి సభ్యులకు మొట్టమొదటగా నాహృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతూ, ఈమండలంలో ఉన్నత బాధ్యతలు రావడానికి అవకాశం కల్పించిన వన్నారం, కొక్కెరకుంట గ్రామ ప్రజలకు జీవితాంతం ఋణపడి ఉంటానని, ఎంపిటిసిగా ప్రయాణం చేపట్టిన నాటి నుండి నేడు ఎంపిపిగా పదవీ బాధ్యతలు చేపట్టేవరకు నాకు అన్ని విషయాల్లో సహకరించిన పాత్రికేయ మిత్రులకు ఈసందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని, అతి పిన్న వయసులోనే నాలో వున్న రాజకీయ ఆసక్తిని గుర్తించి, ఎంపిటిసి టిక్కెట్ ఇచ్చి గెలిపించడమే కాకుండా ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత చొప్పదండి నియోజక వర్గంలోనే తనకి మొట్టమొదటి అవకాశం కల్పించిన చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యంకి ఈసందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేస్తూ, నాకు ఉన్న ఈకొద్ది సమయం అయినప్పటికి యువ నాయకులు చొప్పదండి నియోజకవర్గ శాసనసభ్యులు మేడిపల్లి సత్యం సంపూర్ణ సహాయ సహకారాలతో రామడుగు మండలాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేయడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని, తనకు సహకరించిన ప్రతీ ఒక్క కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నాని తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బొమ్మరవేణి తిరుపతి ముదిరాజ్, ఎంపిడివో రాజేశ్వరి, సూపరింటెండెంట్ రాజేష్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా నాయకుడి వెంటే నడుస్తాం,కాంగ్రెస్ తోనే ప్రజాపాలన సాధ్యం

♦ శేరిలింగంపల్లి నియోజకవర్గ హైదర్ నగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు.



**కూకట్పల్లి, నేటిధాత్రి:**
హైదర్ నగర్ డివిజన్ కు చెందిన బిఆర్ఎ స్ పార్టీ నాయకులు దామోదర్ రెడ్డి ఆధ్వర్యంలో గచ్చిబౌలి డివిజన్ గోపన్ పల్లి తండా నుంచి సుమారు 300మంది తో ప్రజా నా యకుడి వెంటే నడుస్తామ ని,కాంగ్రెస్ తోనే ప్రజాపాలన సాధ్యం గ్రహించి ఈరోజు చేవెళ్ల పార్ల మెంట్ సభ్యు లు,కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ రంజిత్ రెడ్డి, నియోజ కవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచా ర్జ్.జగదీశ్వర్ గౌడ్ నాయ కత్వంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరి గింది.బిఆర్ఎస్ పార్టీ నుండీ కాంగ్రెస్ పార్టీలో చేరిన మహిళ నాయకులు,కార్య కర్తలకు వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించా రు.టూరిజాం డెవల ప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి,ఎం.బి.సి డెవలప్మెంట్ చైర్మన్ జేరిపేటి జైపాల్,కాం గ్రెస్ సీని యర్ నా యకులు కూన సత్యంగౌడ్,శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ సమక్షంలో జరిగింది.

# కౌమర దశ కార్యక్రమం పై అవగాహన



**గొల్లపల్లి, నేటిధాత్రి:**
ఆదర్శ పాఠశాల గొల్లపల్లి యందు ఆడ పిల్లల సాధికారక క్లబ్ ఆధ్వర్యంలో కౌమర దశ కార్యక్రమం పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కౌమర దశలో వచ్చే మార్పులు, తీసుకోవలసిన జాగ్రత్తలు, ఆడపిల్లల సాధికారత తల్లిదండ్రులు తీసుకోవలసిన జాగ్రత్తలు చైల్డ్ హెల్ప్ లైన్, విమెన్ హెల్ప్ లైన్ కు సంబంధించిన విషయాలను కార్యక్రమంలో వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లీడ్ ఇండియా ప్రోగ్రాం కన్వీనర్ తాదూరి శ్రీనివాస చారి విద్యార్థులకు ఆడపిల్లల సాధికారత సంబంధించిన విషయాలను ప్రధాన వక్తగా తెలియజేశారు. కౌమార దశలో జాగ్రత్తగా వ్యవహరించాలని పాఠశాల ప్రిన్సిపల్ ఈరవేణి రాజ్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో లీడ్ ఇండియా కన్వీనర్ తాదూరి శ్రీనివాసచారి, పాఠశాల ప్రిన్సిపల్ ఈరవేణి రాజ్ కుమార్ తో పాటు తిరుపతి వైస్ ప్రిన్సిపాల్ కాంతం నగేష్, ఎన్ పెద్దన్న, టి రాజేశ్వరి, ఏ సంధ్యారాణి, జి సంధ్య, అర్చన, అన్నపూర్ణ, కె రజిత, ప్రియాంక విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్ సమక్షంలో నరేన్ గార్డెన్ లో 170 మంది పార్టీలో చేరారు



**కూకట్పల్లి, నేటిధాత్రి:**
శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రె స్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ సమక్షంలో 124 డివిజన్ కార్పొరేట ర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధి నుండి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ మ హిళా అధ్యక్షురాలు రాజ్యలక్ష్మి, గౌరవ అధ్యక్షురాలు మధులత,సీనియర్ నాయ కులు బాలస్వామి,మో జెస్,పోశెట్టిగౌ డ్,యాదగిరి, ఫారూఖ్, ఖాలీమ్, భిక్షపతి, రవీందర్,పుట్టం దేవి,సరిత, పర్వీన్, యస్మిద్, మహముదాలు కాంగ్రెస్ కండువా కప్పు కుని పార్టీలో జాయిన్ అవ్వడం జరిగింది. వీరితో పాటు సుమారు వందమంది కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకోవడం జరిగింది.సోమవా రం రోజు ఉదయం నల్లగండ్లలోని జగదీ శ్వర్ గౌడ్ సమక్షంలో సుమారు 170 మంది నరేన్ గార్డెన్ లో పార్టీలో చేరారు. అంతకు ముందు నల్లగండ్ల లోని ఆయన నివాసం వద్ద 30 మంది పార్టీ తీర్థం పు చ్చుకున్నట్లు బీఆర్ఎస్ పార్టీ మారిన కార్పోరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ఈ విషయాన్ని మీడియా మిత్రులతో తెలి యజేశారు.ఈ సందర్భంగా కార్పొ రేటర్ వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ రాను న్న పార్లమెంట్ ఎన్నికలలో ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సైనికుల్లా పనిచేసి చేవెళ్ల పార్ల మెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించా లని అన్నారు.కార్యక్ర మంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్,అగ్రవాసు,సంగమే ష్,రాజు,అరుణ,బాలస్వామి సాగర్,త దితరులు పాల్గొన్నారు.

# జైపూర్ మండల్ పలు గ్రామాలలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలు



**జైపూర్, నేటిధాత్రి:**

## శివాజీ సేన ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ 133 వ జయంతి

మంచిర్యాల జిల్లా జైపూర్ మండల కేంద్రంలోని చత్రపతి శివాజీ సేన ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 133 వ జయంతి సందర్భంగా అంబేద్కర్ ఫోటో కి పూలమాలవేసి పాలాభిషేకం చేయడం జరిగింది. నాయకులు మాట్లాడుతూ రాజ్యాంగ పితామహుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దేశానికి ఎనలేని సేవలు మరువలేనివని, కుల వివక్షను రూపుమాపి సమ సమాజాన్ని నిర్మాణంలో ముఖ్య భూమిక పోషించిన మహనుభావుడు అంబేద్కర్ అని కొనియాడారు.ఇట్టి కార్యక్రమంలో శివాజీ సేన వ్యవస్థాపకుడు మంతెన ఉదయ్ కిరణ్, అధ్యక్షుడు మెరిమిడి గణేష్, కోశాధి కారి మంతెన రవితేజ, ప్రచార కార్యదర్శి వేల్పుల సంజయ్,సహ కార్యదర్శి వేముల సాయికిరణ్ గౌడ్, సభ్యులు గణేష్, జనగామ నితిన్ ఎం ఆర్ పి ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## టేకుమట్ల గ్రామంలో అంబేద్కర్ 133 జయంతి వేడుకలు

జైపూర్ మండలంలోని టేకుమట్ల గ్రామంలో అన్ని కుల సంఘాల పెద్ద మనుషులు నాయకులు యువకులు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 133వ జయంతిని చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా జరుపుకోవడం జరిగింది. యువత అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని, ఉజ్వలమైన భవిష్యత్తుకు విద్య ఒకటే మార్గం అని అంబేద్కర్ తెలిపిన బాటలో భావితరాలు నడవాలని గ్రామ పెద్దలు మాట్లాడారు.

## ఇందారం గ్రామంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా చలివేంద్రం ఏర్పాటు

జైపూర్ మండలంలోని ఇందారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక అధికారి అనిల్ కుమార్ మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది నాయకులు ప్రజలు అంబేద్కర్ జయంతి వేడుకలను నిర్వహించారు. అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా పంచాయతీ కార్యాలయంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. ప్రత్యేక అధికారి అనిల్ కుమార్ మాట్లాడుతూ బహుముఖ ప్రజ్ఞాశాలి, అపరవిద్యవేత్త, రాజ్యాంగ శిల్పి, ఉద్యమ జ్యోతి అయినటువంటి అంబేద్కర్ చూపించిన బాటలో పయనించి యువత ఉన్నత శిఖరాలను చేరుకోవాలని, భావితరాలకు స్ఫూర్తిగా నిలవాలని తెలియజేశారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా పంచాయతీ కార్యాలయంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని ప్రజలందరూ ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి అనిల్ కుమార్, గ్రామ పంచాయతీ సిబ్బంది, స్థానిక నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# భూపాలపల్లి నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం



**గణపురం, నేటిధాత్రి:**
గణపురం మండలంలోని కాంగ్రెస్ కార్యకర్తలు మంగళవారం రోజున ఉదయం 11 గంటలకు ఏ ఎస్ ఆర్ గార్డెన్ (కుందురు పల్లి ) నందు నియోజకవర్గస్థాయి విస్తృత సమావేశానికిభూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు ఆధ్వర్యంలోనిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ ,వరంగల్ లోక్ సభ అభ్యర్థి కడియం కావ్య,ఉమ్మడి వరంగల్ జిల్లాలోని శాసనసభ్యులందరు భూపాల్ పల్లి జిల్లా అధ్యక్షుడు అయిత ప్రకాష్ రెడ్డి పాల్గొంటారు.కావున కాంగ్రెస్ పార్టీ గణపురం మండలంలోని ప్రజా ప్రతినిధులు అన్ని గ్రామాల గ్రామ కమిటీ అధ్యక్షులు, బూత్ కన్వీనర్లు ,బూత్ ఎన్ రోలర్స్ మహిళా నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని గణపురం మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రేపాక రాజేందర్ కోరారు

# మైలారం గ్రామంలో రక్తదాన శిబిరం



**గణపురం, నేటిధాత్రి:**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలం సోమవారం మైలారం గ్రామ ంలో తెలంగాణ వాలంటరీ బ్లడ్ బ్యాంకు వారికి ధర్మసమాజ్ పార్టీ భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కండె రవి మహారాజ్ రక్తదానం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ అన్ని దానాల కన్నా రక్తదానం మిన్న అని రక్త దానం చేయడం వల్ల కులమత బేధాలు లేకుండా ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఎందరినో కాపాడుకునే ఆవాకాశ ముంటుందని ముందుగానే అపాయా లను దృష్టిలో ఉంచుకొని రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసినందుకు నా యొక్క అభినందనలు తెలియజేస్తు నేను రక్తదానం చేసినందుకు ఎంతో గర్వపడుతున్నా నేను ఇచ్చిన రక్తముతో ఒకరి ప్రాణాన్ని కాపాడే అవకాశం వచ్చింది అందుకే ప్రతి ఆరోగ్యవంతుడు రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారిని కాపాడుకోవాలని అదే మానవ ధర్మమని తెలిపారు.

# పట్టాభిషేకం ఉత్సవాలకు పకడ్బందీగా బందోబస్తు ఏర్పాట్లు



**భద్రాచలం, నేటిధాత్రి:**
ఈ నెల 17వ తారీకున భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం, మిథిలా స్టేడియంలో జరగనున్న రామనవమి మరియు మరుసటి రోజున జరగనున్న పట్టాభిషేకం ఉత్సవాలకు పకడ్బందీగా బందోబస్తు ఏర్పాట్లను పూర్తిచేయాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఈ రోజు భద్రాచలంలోని ఏఎస్పీ కార్యాలయంలో పోలీసు అధికారులతో సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు.భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.పోలీస్ అధికారులు మరియు సిబ్బంది అందరూ తమకు కేటాయించిన విధులను బాధ్యతగా నిర్వర్తించాలని సూచించారు.సెక్టార్ల వారీగా ఇన్చార్జ్ అధికారులు తమ క్రింది స్థాయి సిబ్బందిని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు.సుమారుగా 2000 మంది పోలీసులతో పకడ్బందీగా బందోబస్తు ఏర్పాట్లను పూర్తి చేసినట్లు తెలియజేసారు.భక్తుల కొరకు పార్కింగ్ స్థలాలు,లడ్డూ కౌంటర్లు,సెక్టార్ల వివరాలను తెలియజేస్తూ జిల్లా పోలీసుల తరపున ప్రత్యేకంగా ఒక అదేవిదంగా ఆన్లైన్ లింకు ను రూపొందించడం జరిగిందని తెలిపారు.కావున భక్తులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని విజ్ఞప్తి చేశారు.

# ప్రచారం నిర్వహించిన బిజెపి నాయకులు



**రామడుగు, నేటిధాత్రి:**
కరీంనగర్ జిల్లా రామడుగు మండలం దేశరాజుపల్లి గ్రామంలో 105,106,107,108బూత్ లలో కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ నీ భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రతి గడప గడపకు స్టిక్కర్, నరేంద్ర మోదీ, కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ చేసిన అభివృద్ధి పనుల కరపత్రంలను పంపిణి చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో బీజేపీ చొప్పదండి నియోజకవర్గం ప్రభారీ రాజేష్, బీజేపీ జిల్లాకార్యదర్శి ఉప్పు రాంకిషన్, మండల ఉపాధ్యక్షులు జాతరగొండ ఐలయ్య, మండల కార్యదర్శి వెల్మల రమేష్, బూత్ కమిటి అధ్యక్షులు కంకణాల ఆనందం, వేముల గణేష్, జిట్టా రాజు, చింతల తిరుపతి, సామల చందు, గొండ మధు, గాండ్ల సాయి కుమార్, ఉప్పు రవీందర్, జిల్లెల్ల సురేష్, గాండ్ల లచ్చయ్య, అవుదరి శేఖర్, అవుదరి సంపత్, అంబటి వినోద్, అమిరిశెట్టి సురేష్, అమిరిశెట్టి తిరుపతి, సాగర్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# గుండాలలో ఉచిత కంటి వైద్య శిభీరానికి విశేషస్పందన



**గుండాల(భద్రాద్రికొత్తగూడెం జిల్లా), నేటిధాత్రి:**
గుండాల మండల కేంద్రంలో సోమవారం వాసవిక్లబ్ గ్రీన్ ఫీల్డ్స్ గుండాల ఆర్యవైశ్య సంఘం గుండాల వారి ఆధ్వర్యంలో ఎల్వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ పాల్వంచ వారి సౌజన్యంతో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఉచిత కంటి వైద్య శిబిరాన్ని గుండాల మండల పరిసర ప్రాంత ప్రజలు భారీ సంఖ్యలో వచ్చి ఉచిత కంటి శిబిరం లో పాల్గొన్నారు.వాసవి క్లబ్ ఆఫ్ గ్రీన్ ఫీల్డ్స్ గుండాల అధ్యక్షులు మానాల వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి పుల్ల ఖండం ఉపేందర్, ట్రెజరర్ అనుమోల వెంకటేశ్వర్లు,గుండాల ఆర్ఎంపి లు తదితరులు పాల్గొన్నారు.






## టిల్లన్నా ఇలాగైతే ఎల్లాగన్నా 'టికెటే కొనకుండా' ఫుల్ సాంగ్ రిలీజ్



స్టార్ బాయ్ సిద్ధూ జొన్నలగడ్డ నటించిన రీసెంట్ బ్లాక్ బస్టర్ టిల్లు స్క్వేర్ డీజే టిల్లుకు సీక్వెల్‌గా వచ్చిన ఈ మూవీ విడుదలైన మొదటిరోజు నుంచే బాక్సాఫీస్ మీద దండయాత్ర చేస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటివరకు ఈ చిత్రం రూ.100కోట్ల వరకు వసూళ్లను రాబట్టింది. ఈ మూవీకి టాక్ బాగుండడంతో ప్రేక్షకులు ఎగబడి మరి ఈ సినిమాకు వెళుతున్నారు. ఇదిలావుంటే తాజాగా ఈ మూవీ నుంచి చిత్రయూనిట్ క్రేజీ అప్‌డేట్ పంచుకుంది. ఈ మూవీ నుంచి తాజాగా టికెటే కొనకుండా సాంగ్ ఫుల్ వీడియోను మేకర్స్ విడుదల చేశారు. రాధికతో పంచాయితీ ముగిశాక లిల్లీ(అనుపమ పరమేశ్వరన్)తో ప్రేమలో పడతాడు టిల్లు. ఈ నేపథ్యంలోనే పాట సాగుతుంది. కాసర్ల శ్యామ్ సాహిత్యం అందించగా.. రామ్ మిరియాల పాడడంతో పాటు సంగీతం అందించాడు. మలయాళీ భామ అనుపమ పరమేశ్వరన్ కథనాయికగా నటించిన ఈ చిత్రంను మల్లిక్‌రామ్ దర్శకత్వం వహించాడు. ఈ చిత్రాన్ని ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్, సితారా ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌లపై నాగ వంశీ, సాయి సౌజన్య నిర్మించారు. శ్రీ చరణ్ పాకాల, రామ్ మిరియాల సాంగ్స్?, తమన్ బ్యాగ్రౌండ్ స్కోర్ అందించారు. ప్రిన్స్, మురళీధర్ తదితరులు ఇతర పాత్రల్లో నటించారు.

# సూర్య 'కంగువ' నుంచి కొత్త పోస్టర్ రిలీజ్

కోలీవుడ్ స్టార్ హీరో సూర్య ప్రధాన పాత్రల్లో నటిస్తున్న పీరియాడిక్ యాక్షన్ డ్రామా కంగువ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ సూర్య 42 ప్రాజెక్ట్‌గా వస్తోంది. స్టూడియో గ్రీన్–యూవీ క్రియేషన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ మూవీ 3డీ ఫార్మాట్‌లో సందడి చేయనుంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి కంగువ గ్లింప్స్ తో పాటు పోస్టర్‌లు విడుదల చేయగా ప్రేక్షకుల నుంచి మంచి రెస్పాన్స్ దక్కించుకుంది. ఇదిలావుంటే.. డా.బీఆర్ అంబేద్కర్(%ణతీ. దీ= ఘాఎఎవఽఋతీ%) జయంతి, తమిళ నూతన సంవత్సరం సందర్భంగా ఈ మూవీ నుంచి కొత్త పోస్టర్‌ను పంచుకున్నారు. ఇక ఈ పోస్టర్లో ఈ సినిమాను 2024లో విడుదల చేయనున్నట్లు మేకర్స్ తాజాగా ప్రకటించారు. ఇక ఈ పోస్టర్‌లో సూర్య టైం లుప్‌లో కనిపిస్తున్నాడు. అయితే విడుదల తేదీని మాత్రం మేకర్స్ ప్రకటించలేదు. ఈ సినిమాలో బాలీవుడ్ నటుడు బాబీ డియోల్ కీలక పాత్రలో నటిస్తున్నాడని తెలిసిందే. సూర్య కెరీర్‌లో బ్లాక్ బస్టర్ ఆల్బమ్స్ అందించిన రాక్ స్టార్ దేవీశ్రీ ప్రసాద్ కంగువ చిత్రానికి బ్యాక్ గ్రౌండ్ స్కోర్, మ్యూజిక్ అందిస్తున్నాడు. కంగువ గతానికి, ప్రస్తుతకాలానికి మధ్య ఉండే కనెక్షన్‌తో సాగే స్టోరీలైన్ ఆధారంగా కంగువ తెరకెక్కుతున్నట్టు ఇన్‌సైడ్ టాక్. ఈ ఏడాది ప్రేక్షకుల ముందుకు రానుండగా.. రిలీజ్ డేట్‌పై మేకర్స్ నుంచి క్లారిటీ రావాల్సి ఉంది. సూర్య మరోవైపు సుధా కొంగర డైరెక్షన్‌లో సూర్య 43లో కూడా నటిస్తున్నాడు.




## థ్యాంక్స్ చెప్పకుండా ఉండలేకపోతున్నా

ఉద్వేగాల్ని మనసులోనే దాచుకుని గుంభనంగా ఉండటం కొందరికి చేతకాదు. త్రిప్తి డిమ్రి ఆ తరహా వ్యక్తే. 'ఆనందమైనా, బాధైనా భావోద్వేగం ఏదైనా అస్సలు దాచుకోలేను' అంటున్నది ఈ అందాలభామ. ప్రముఖ పంజాబీ గాయకుడు అమర్‌సింగ్ జీవితం ఆధారంగా రూపొంది, ఇటీవలే ఓటీటీలో విడుదలైన సినిమా 'అమర్‌సింగ్ చంకీల'. బాలీవుడ్ తారలకోసం ముంబాయిలోని ఓ థియేటర్‌లో ఈ సినిమాను ప్రదర్శించారు. సినిమా చూసిన తారలలో త్రిప్తి డిమ్రీ కూడా ఉంది. ఈ సినిమా చూసి ఉద్వేగాన్ని ఆపుకోలేకపోయింది త్రిప్తి. 'చాలాకాలం తర్వాత నేను చూసిన ఉత్తమ సినిమా ఇది. దర్శకుడు ఇంతియాజ్ అలీని థ్యాంక్స్ చెప్పకుండా ఉండలేకపోతున్నాను. అమర్‌సింగ్‌గా దిల్జిత్ దొసాంజ్ జీవించాడు. అమర్‌జ్యోతిగా పరిణీతి అద్భుతం అనిపించారు. ఓ నిజాయితీగల కళాకారుడి అందమైన, హృదయ విదారకమైన ప్రయాణమే ఈ సినిమా. ప్రేక్షకుల్ని సినిమాలో మమేకమయ్యేలా చేసిన దర్శకుడికి మరోసారి థ్యాంక్స్ చెప్పుకుంటున్నాను.' అంటూ ఆనందం వ్యక్తం చేసింది త్రిప్తి డిమ్రీ.

# నానిని కలిసిన టాలీవుడ్ డైరెక్టర్స్

తెలుగు చలనచిత్ర పరిశ్రమకు చెందిన దర్శకులు టాలీవుడ్ స్టార్ హీరో నానిని కలిశారు. ప్రస్తుతం నాని 'సరిపోదా శనివారం' సినిమాలో నటిస్తున్న విషయం తెలిసిందే. నాని31 గా వస్తున్న ఈ ప్రాజెక్ట్‌కు వివేక్ ఆత్రేయ దర్శకత్వం వహిస్తుండగా.. నాని సరసన ప్రియాంక అరుళ్ మోహన్ హీరోయిన్?గా నటిస్తుంది. ఎస్?జే సూర్య కీలక పాత్రలో నటిస్తున్నాడు. డివివి ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై డివివి దానయ్య, కళ్యాణ్ దాసరి హై బడ్జెట్, భారీ కాన్వాస్‌తో ఈ సినిమా తెరకెక్కుతుంది. అయితే తాజాగా ఈ షూటింగ్ సెట్స్‌లో టాలీవుడ్ దర్శకులు సందడి చేశారు. 2024 మే 4న హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియం వేదికగా.. తెలుగు ఫిల్మ్ డైరెక్టర్స్ డే జరుపుకుంటున్న విషయం తెలిసిందే. ఈ వేడుకకు సంబంధించి ఇప్పటికే అగ్ర హీరో మెగాస్టార్ చిరంజీవికి ఆహ్వానం అందింది. ఇదిలావుంటే తాజాగా నానికి టీఎఫ్‌డీఏ అసోసియేషన్ ప్రతినిధులు ఆహ్వానం అందించారు. వారి ఆహ్వానాన్ని స్వీకరించిన నాని తప్పకుండా ఈవెంట్‌కు హాజరవు తానని హామీనిచ్చారు. సాయి రాజేశ్, శైలెష్ కోలను, శివ నిర్వాణతో పాటు పలువురు దర్శకులు నానిని కలిసిన వారిలో ఉన్నారు.



కాగా ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.



## హారర్‌కి అందం తోడైతే!?.. బాక్‌లో రెచ్చిపోయిన తమన్నా రాశీఖన్నా

హారర్ కామెడీ సినిమాలు తీయడంలో దర్శకుడు సుందర్.సి.ది ప్రత్యేకశైలి. తమిళంలో ఆయన దర్శకత్వంలో రూపొందిన 'అరణ్మనై' ఫ్రాంఛైజ్ ప్రేక్షకులను విపరీతంగా కట్టుకుంది. ఈ ఫ్రాంఛైజ్‌లో నాలుగో సినిమా 'అరణ్మనై 4' ఈ నెల 26న థియేటర్లలో విడుదల కానుంది. తెలుగులో 'బాక్' అనే పేరుతో విడుదల చేస్తున్నారు నిర్మాతలు ఖుష్బు సుందర్, ఏసీఎస్ కుమార్. సుందర్.సి. హీరోగా నటించి, దర్శకత్వం వహించిన ఈ సినిమాలో తమన్నా, రాశీఖన్నా కథానాయికలు. ప్రచారంలో భాగంగా ఈ సినిమాలో 'పంచుకో..' అటూ సాగే ఓ గీతాన్ని మేకర్స్ విడుదల చేశారు. సాహితీ రాసిన ఈ గీతాన్ని హిపాప్ తమిళా స్వరపరచగా, రాఘవి హస్కీ వాయిస్‌లో ఆలపించారు. ఈ పాటకు చెందిన వీడియో గురించి మేకర్స్ చెబుతూ 'తమన్నా, రాశీఖన్నాల గ్లామర్ ఈ పాటకు మరింత అందాన్ని తెచ్చింది. వారి గ్రేస్‌ఫుల్ మూమెంట్స్ యువతరాన్ని విశేషంగా ఆకట్టుకుంటాయి. ట్రెండీ లుక్‌లో ఇద్దరూ అదరగొట్టేశారు. కథలోని కొన్ని ఎక్సయిటింగ్ సన్నివేశాలను కూడా ఇందులో కలపడంతో చూసినవారంతా బావుందని అభినందిస్తున్నారు' అని తెలిపారు. వెన్నెల కిశోర్, శ్రీనివాసులు, ఢిల్లీ గణేశ్, కోవై సరళ ఇతర పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: ఇ.కృష్ణమూర్తి అకా కిచ్చ.






## పార్లమెంటు ఎన్నికలలో కారుదే జోరు

# తెలంగాణ ప్రజా గొంతుక నేను

# కరీంనగర్‌లో నాదే విజయం



## ఎంపీగా కరీంనగర్ ప్రగతికి మార్గం వేశాను

### కరీంనగర్ లో గెలుపు నాదే అంటున్న బీఆర్ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్‌తో నేటిధాత్రి ఎడిటర్ కట్టా రాఘవేంద్ర రావు ప్రచార విశేషాలు ఆయన మాటల్లోనే...









హైదరాబాద్,నేటిధాత్రి:

నమ్మిన ప్రజలను మోసం చేయడం కాంగ్రెస్ నైజం. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ఇస్తామని చెప్పి పదేళ్లపాటు తెలంగాణ ప్రజలను గోస పెట్టింది కాంగ్రెస్ పార్టీ. గెలిచేదాక తెలంగాణ జపం చేసి, గెలిచాక తెలంగాణను మోసం చేయాలని చూసిన పార్టీ కాంగ్రెస్‌పార్టీ. దాంతో కాంగ్రెస్ మెడలు వచ్చి, తెలంగాణలో ఉద్యమం రగిలించి, ప్రజల గుండెల నిండా తెలంగాణ నినాదాన్ని నింపింది కేసిఆర్. తెలంగాణ కోసం ప్రాణాలు ఫణంగా పెట్టి తెలంగాణ సాధించింది కేసిఆర్. సాధించిన తెలంగాణన అన్న పూర్ణ చేసింది కేసిఆర్. తెలంగాణ బతుకును బంగారంగా మార్చింది కేసిఆర్. పదేళ్ల తర్వాత మరోసారి తెలంగాణను మాయ చేసి, మభ్యపెట్టి అలవి కాని హామీలతో, అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ తన వెనకటి గుణాన్నే చూపిస్తోంది. తెలంగాణ ప్రజలను వంచనకు గురి చేస్తోంది. తన నీతి మాలిన తనాన్ని వదులుకోలేదని మరోసారి నిరూపిస్తోంది. తెలంగాణ ప్రజలను మళ్లీ బాధల్లోకి నెట్టేస్తోంది. ఒక్కనాడు కూడా తెలంగాణ అనని వ్యక్తిని ముఖ్యమంత్రిని చేసి, తెలంగాణను మళ్లీ ఆగం చేస్తోంది. ఒక్క మాటలో చెప్పాలంటే తెలంగాణ కాంగ్రెస్ నాయకులకు తెలంగాన అంటే అర్థం కూడా తెలియదు. తెలంగాణ అస్థిత్వం ఎంత గొప్పదో తెలియదు. తెలంగాణ ఆత్మ గౌరవం అంతకన్నా తెలియదు. కేవలం డిల్లీ నాయకుల కు ముందు మోకరిల్లడం తప్ప కాంగ్రెస్ నాయకులకు మరేం తెలియదు. పదవులుంటే చాలు, అదికారముంటే చాలు తెలంగాణ ప్రజలు ఏమైపోయినా ఫరవాలేదనుకునే గుణం కాంగ్రెస్‌పార్టీది. ఆ పార్టీ నాయకులది. ఓ వైపు తెలంగాణ గొంతెండుతుంటే కూడా పట్టించుకునే తీరిక కాంగ్రెస్ నాయకులకు లేదు. తెలంగాణ పల్లెకు నీటికి గోస పడుతుంటే వినే ఓపిక కాంగ్రెస్ నాయకులకు లేదు. అందుకే పల్లెలు ఏడుస్తున్నాయి. కాంగ్రెస్‌కు శాపనార్థాలు పెడుతున్నాయి. ఇక బిజేపి తెలంగాణ చేసిందేమీ లేదు. తెలంగాణ మేలు కోరిందేనాడు లేదు. పదేళ్లలో బిజేపి తెలంగాణకు తీరని అన్యాయమే చేసింది. పదేళ్లలో బిజేపి ఇచ్చిన నిదులు లేవు. చేసిన అభివృద్ది లేదు. మాటలు కోట దాటించి, ప్రజలను మతం మత్తులో ముంచి, ఓట్లు దండుకోవడం తప్ప, ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు బిజేపి చేసిందేమీ లేదు. అందుకే తెలంగాణ ప్రజలు బిజేపిని కూడా నమ్మే పరిస్థితుల్లో లేరు. తెలంగాణ ప్రజల్లో వున్నది బిఆర్‌ఎస్సే...ప్రజల గుండెల్లో వున్నది కేసిఆరే..అందుకే పార్లమెం టు ఎన్నికల్లో కారుకు ఎదురులేదని, తెలంగాణ ప్రజల్లో వున్నది బిఆర్‌ఎస్సే అని నిరూపణ జరగబోతోందని,కాంగ్రెస్, బిజేపిలకు తగిన గుణ పాఠం తప్పదని అంటున్న కరీంనగర్ పార్లమెంటు అభ్యర్థి బోయిన పల్లి వినోద్ కుమార్‌తో నేటిధాత్రి ఎడిటర్ కట్టారాఘవేంద్రరావుకు వివరించిన ఎన్నికల ప్రచార విశేషాలు, తెలంగాణ ప్రజల మనోభావాలు ఆయన మాటల్లోనే...

### నేను తెలంగాణ గొంతుకను.

తెలంగాణ కోసం కేసిఆర్‌తో కలిసి సాగాను. గతంలో ఎంపిగా కరీంనగర్ ప్రగతినికి మార్గం వేశారు. దేశంలోనే ఎక్కువగా పార్లమెంటుకు హజరైంది నేనే. అదందరికన్నా ఎక్కువగా తెలంగాణ సమస్యలు ప్రస్తావించి, పరిష్కరించేందుకు ప్రశ్నించి, సమస్యల సాధనుకు, అభివృద్దికి నిధులు తేవడం కోసం కొట్లాడాను. కరీంనగర్ అభివృద్దికి బాటలు వేశాను. తెలంగాణ కోసమే పుట్టింది బిఆర్‌ఎస్ పార్టీ. అందుకే తెలంగాణ సాధించింది. తెలంగాణను పదేళ్లలో అభివృద్ధి పలాలు అందించింది. అంత గొప్పది బిఆర్‌ఎస్ పార్టీ. తెలంగాణ తొలి ముఖ్యమంత్రిగా కేసిఆర్ చేసిన అద్భుత ప్రగతి ప్రపంచంలోనే ఏ నాయకుడు చేయలేదు. డెబ్బై ఏళ్లుగా వెనకకు నెట్టేయబడి, ఉమ్మడి రాష్ట్రంలో ద్వితీయ శ్రేణ పౌరులుగా బతికిన తెలంగాణ ప్రజల్లో ఆత్మ గౌరవం నింపింది కేసిఆర్. అభివృద్ది బాటలు వేసింది కేసిఆర్. పదేళ్లలో పల్లెల రూపు రేఖలు మార్చాడు. ముఖ్యంగా కరీంనగర్ జిల్లాలను సస్యశ్యామలం చేశాడు. కరీంనగర్‌ను అన్నపూర్ణగా మార్చాడు. పదేళ్ల పాటు అధికారానికి దూరమైన కాంగ్రెస్ పార్టీ ఇక భవిష్యత్తు లేదని ఎలాగైనా అధికారంలోకి రావాలని 420 హామీలు ఇచ్చింది. అప్పుడు ప్రజలకు అనుమానం వచ్చింది. కానీ ఎన్నికల వేళ ఆరు గ్యారెంటీలంటూ అబద్దాలను పదే పదే చెప్పి, ప్రజలను నమ్మించి మోసం చేసింది కాంగ్రెస్ పార్టీ. ప్రజలకు చాలా తొందరగానే ఈ విషయం అర్థమైంది. కాంగ్రెస్ అంటే కరువు, కరంటు కోతలే అని కేసిఆర్ ఎంత చెప్పినా వినిపించుకోలేదని ప్రజలు మధనపడుతున్నారు. ఎంతో చైతన్యవంతులైన తెలంగాణ ప్రజలను కూడా కాంగ్రెస్ పార్టీ మోసం చేసింది. మళ్లీ తెలంగాణను గోస పెడుతోంది. నెల రోజుల్లోనే కాంగ్రెస్ పార్టీ బాగోతం బైట పడింది. ప్రజల సంక్షేమం పక్కన పెట్టి కక్ష్య సాధింపు తప్ప మరేం చేత గాని కాంగ్రెస్ నైజం ప్రజలకు తెలిసిపోయింది. తెలంగాణను ఐదేళ్లపాటు గంగాలం చేసిన కాళేశ్వరంపై తప్పుడు ప్రచారం చేసి, తెలంగాణకు కరువు తెచ్చింది కాంగ్రెస్ పార్టీ. రైతుల సంక్షేమం విస్మరించి, తన పంతాలు పట్టింపులతో తెలంగాణ రైతాంగాన్ని ఆగం చేసింది. ఇప్పుడిప్పుడే తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ చేతిలో ఎంత మోసపోయామో అర్థం చేసుకుంటున్నారు. పంటలకు నీళ్లివ్వక, నాణ్యమైన కరంటు ఇవ్వక రైతుల ఆరుగాలం శ్రమను అక్కరకు రాకుండా చేసిన కాంగ్రెస్ పార్టీమీద కసితో వున్నారు. రైతు బంధును రూ. 15వేలు చేస్తామని నమ్మించి, అసలుకే ఎసరు పెట్టిన కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పేందుకు ప్రజలు సిద్దమౌతున్నారు. రెండు లక్షల రుణమాఫీ పేరుతో ప్రజలు మభ్యపెట్టి మోసం చేసిన కాంగ్రెస్ అంటేనే ప్రజలు కారాలు, మిరియాలు నూరుతున్నారు. పార్లమెంటు ఎన్నికల్లో తగిన బుద్ది చెప్పేందుకు ఎదురుచూస్తున్నారు. పచ్చగా వున్న తెలంగాణను ఎడారి చేసి ఎండబెడుతున్న కాంగ్రెస్‌కు తెలంగాణలో ఇక నూకలు చెల్లినట్లే.

### పదేళ్లుగా కేంద్రంలో అధికారంలో వున్న బిజేపి తెలంగాణకు చేసిన అన్యాయం అంతా ఇంతా కాదు.

తెలంగాణకు విభజన చట్టం హామీలను అమలు చేయాల్సిందిపోయి, తెలంగాణను దగా బిజేపి దగా చేసింది. తెలంగాణలో ఐటి విప్లవానికి తోడు కావాల్సిన ఐటిఐఆర్‌ను గుజరాత్ తరలించుకుపోయి, తెలంగాణ యువత నోట్లో మట్టికొట్టిన బిజేపిని తెలంగాణ ప్రజలు సహించేందుకు సిద్దంగా లేరు. కాజీ పేట కోచ్ ఫ్యాక్టరీ మీద మిగిలివున్న ఆశలను వమ్ముచేసి, ఆశలను కూడా తుంచేసిన పార్టీ బిజేపి. తెలంగాణకు రావాల్సిన నిధుల్లో కోతలు పెడుతూ, తెలంగాణ ప్రగతిని అడ్డుకున్న బిజేపి. ఒక వేళ తెలంగాణ ప్రజలు పొరపాటున కాంగ్రెస్‌ను నమ్మినట్లు నమ్మితే రైతుల మోటార్లకు మీటర్లు ఖాయం. ఖచ్చితంగా రైతాంగం నుంచి ముక్కుపిండి కరంటు బిల్లులు వసూలు చేయడం తథ్యం. కేసిఆర్ పదేళ్లలో కేంద్రం ఎంత ఒత్తిడిచేసినా, రాష్ట్రానికి రావాల్సిన నిధులను ఆపినా రైతులకు అన్యాయం జరగనివ్వలేదు. కాని కాంగ్రెస్, బిజేపిలు రైతులను ఎలా వంచించాలని గోతి కాడ నక్కల్లా ఎదరుచూస్తున్నాయి. అందుకే తెలంగాణ ప్రయోజనాల కోసం పాటు పడేది, పోరాటం చేసేది, తెలంగాణ ఆత్మ గౌరవం నిండి వున్నది ఒక్క బిఆర్‌ఎస్ పార్టీయే. అందుకే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్, బిజేపిలకు తగిన గుణ పాఠం ప్రజలు నేర్పుతారు. ఆ పార్టీలకు తెలంగాణలో చోటు లేదని నిరూపిస్తారు. ఇక కరీంనగర్ విషయంలో బిజేపి ఎంపి నమ్ముకున్న మత రాజకీయమే ఆయనకు కర్రు కాల్చి వాత పెడుతుంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఓడినా, ఆయనలో మానవత్వం మేలుకోవడం లేదు. మతం తప్ప ఆయన నోటి నుంచి మరో పదం రావడంలేదు. ప్రజా శ్రేయస్సు గాలిలో కలిసినా పరవాలేదు. ప్రజల మధ్య మతం చిచ్చు పెట్టి ఎన్నికలు రాజకీయం కాచుకోవాలని చూస్తున్న బండి సంజయ్‌కి మరోసారి పరాభవం తప్పదు. కాంగ్రెస్‌కు కరీంనగర్‌లో స్కోపే లేదు. గెలిచేది నేనే. ప్రజలు మావైపే. కేసిఆర్ లేని తెలంగాణ పాలన ఎంత ఆగమ్య గోచరంగా వుందో, ఎన్ని గోసలు పడాల్సివస్తుందో ప్రజలకు తెలిసింది. ఒక్కసారి నమ్మినందుకే ఇంతగా బతుకులు పొయ్యిలో వేసుకున్నట్లైంది. ఇంకా ఆ పార్టీలను నమ్మేందుకు ప్రజలు సిద్దంగా లేరు. రాజకీయాలు తప్ప, ప్రజా సంక్షేమం పట్టని కాంగ్రెస్, బిజేపిలను ప్రజలు తరిమికొట్టే రోజులు కూడా దగ్గర్లోనే వున్నాయి.

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి,చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి











# వైద్యశాఖలో "అవినీతి జలగలు"-ఎపిసోడ్-1






చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేంద్రరావు
9063524196, 9908658888

# "వైద్యానికే ఆమే"..
# అవినీతిరోగం!



## సీఎం రేవంత్ గారు , వైద్యారోగ్యశాఖ మంత్రి మరియు ఖమ్మం అనుబంధ మంత్రులు మీరు చర్యలు తీసుకోవాలంటే ఈ అవినీతి అధికారిపై ఇంకా ఎన్ని పత్రికలు కథనాలు రాయాలి

- ఉద్యోగాలు అమ్ముకోవడంలో ఆమెకు ఆమే సాటి!
- నిధుల దుర్వినియోగంలో ఆమెకు లేదు పోటీ!
- ఆరోగ్య నిధులు పక్కదారి పట్టించడంలో ఆమే మేటి!
- ఆసుపత్రులకు నాసిరకం రంగుల ఊసరవెల్లి!
- ఉద్యోగులకు కులం పేరుతో దూషించడం ఆమెకు పరిపాటి.
- ఏడాది పాటు డిప్యూటేషన్...ఐదేళ్లుగా అక్కడే తిష్ట వేసి ఉద్యోగం!
- గత ప్రభుత్వంలో ఇద్దరి ఆశీస్సులు.
- ఈ ప్రభుత్వంలో ఇద్దరి అండదండలు.
- వైద్య నిధుల దుర్వినియోగంలో ఆమెదే పైచేయి?
- అటు అవినీతి... ఇటు కుల దురంహంకారం ఆభరణాలు.
- జిల్లా వ్యాప్తంగా అనేక ఆరోపణలు.
- **ఆమె డాక్టర్...భర్త కాంట్రాక్టర్!**
- నలుగురు ఉద్యోగులతో కలిసి నిధులు గోల్ మాల్!
- ఆదివాసుల వైద్య నిధులతో కుర్చీలు, బల్లలు?

హైదరాబాద్,నేటిధాత్రి:

వైద్యశాఖలో అవినీతి జలగలు పెరిగిపోతున్నారు. ప్రజలకు సేవ చేయాల్సిన చేతులతోనే అవినీతి మరకలు అంటించుకుంటున్నారు. వైద్యం చేయాల్సిన చేతులతోనే కొంత మంది లంచాలు తీసుకుంటున్నారు. నిజాయితీగా పనిచేసేవారిని పెద్ద కుర్చీలలో కూర్చొని వేధిస్తున్నారు. ప్రాణాలు కాపాడాల్సిన విధుల్లో వుంటూ, ప్రజల ఆరోగ్యాలను గాలికి వదిలేస్తున్నారు. వైద్యశాఖకు ప్రభుత్వం నుంచి విడుదలయ్యే నిధులు దుర్వినియోగం చేస్తున్నారు. పేదలకు వైద్యం అందకుండా చేస్తున్నారు. నిధులు మాయం చేస్తున్నారు. అవినీతికే మాయని మచ్చలౌతున్నారు. ప్రజల వైద్యం కోసం, వైద్య సదుపాయాల కోసం కేటాయించే నిధులను స్వీయ సంతర్పణలు చేసుకుంటున్నారు. పేదల నిధులు కొల్లగొడుతున్నారు. కోట్లు కూడబెట్టుకుంటున్నారు. ప్రజలకు ప్రజా వైద్యం దూరం చేస్తున్నారు. ఇదిలా వుంటే కింది స్థాయి ఉద్యోగులను కాల్చుకుతింటున్నారు. వేదించుకు తింటున్నారు. వారిని ఉద్యోగపరమైన ఇ బ్బందులకు గురి చేస్తున్నారు. వారిని పురుగులకన్నా హీనంగా చూస్తున్నారు. వారిపై బూతుల పంచాంగం వల్లె వేస్తున్నారు. నోరు తెరిచి అనరాని మాటలంటున్నారు. వినకూడని బాషను ప్రయోగిస్తున్నారు. ఉద్యోగుల ఆత్మగౌరవం దెబ్బతీస్తున్నారు. పైగా కులాల పేరుతో దూషిస్తున్నారు. మమ్మల్నేవరూ ఏమీ చేయలేరంటూ తమ అధికార మదం చూపిస్తున్నారు. పాలకపెద్దల అండదండలతో అవినీతి రాజ్యమేలుతున్నారు. అలాంటి వారిలో ఆమె అవినీతి తిమింగలం...భద్రాద్రి జిల్లా వైద్యశాఖలో అందరూ అంటున్న మాట!

### ఆమె భద్రాద్రి జిల్లా వైద్య ఉన్నతాధికారి.

ఇన్‌ఛార్జి బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఒక ఏడాది కోసం డిప్యూటేషన్‌పై వచ్చారు. గత కన్నేళ్లుగా భద్రాద్రిలోనే తిష్టవేశారు. అప్పటినుంచి ఆడింది ఆట, పాడింది పాటగా మల్చుకున్నారు. పదిహేను లక్షలు పెట్టి వచ్చినట్లు ప్రచారంలో వుంది. ప్రభుత్వ నిధులను భోంచేస్తూ, విధుల నిర్లక్ష్యంతో, నిధుల దుర్వినియోగంతో మూడు పువ్వులు, ఆరు కాయలుగా సంపాదిస్తున్నారు. జనం సొమ్మును మల్లించుకుంటున్నారు. ఉద్యోగాలు అమ్ముకోవడంలో ఆమెకు ఆమే సాటి. గతంలో అర్హత లేని ఓ ముగ్గురు దగ్గర సొమ్ములు తీసుకున్నారు. నిజమైన అర్హులకు అన్యాయం చేశారు. ఒక్కొక్కరి వద్ద మూడు లక్షలు తీసుకున్నట్లు ఆరోపణలు ఎదుర్కొన్నారు. దానిపై పెద్దఎత్తున విమర్శలు రావడంతో, నియామకాలు జరిగిన వారిచ్చిన సొమ్ము తిరిగి ఇచ్చేశారు. వారిని కొలువుల నుంచి తొలగిస్తూ, నియామకాల నుంచి తామే స్వచ్ఛందంగా తప్పుకుంటున్నట్లు మరీ రాయించుకొన్నారని సమాచారం. నిధుల దుర్వినియోగంలో ఆమెను మించిన వారు లేదన్నది భద్రాద్రి జిల్లాలో వినిపించే మాట. భద్రాద్రి జిల్లా లో వున్న 29 ప్రైమరీ హెల్త్ సెంటర్లు, 5 అప్పర్ ప్రైమరీ హెల్త్ సెంటరున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఫేస్ బ్రాండింగ్ పేరుతో రంగులు వేయించడానికి భద్రాద్రి జిల్లాకు రూ.47.45లక్షలు మంజూరు చేసింది. అయితే ఆమె ఎలాంటి టెండర్ ప్రకటన జారీ చేయకుండా, ఓ వ్యక్తికి రంగులు వేసే బాధ్యత అప్పగించింది. అతనే ఆమె భర్త. ఆమె డాక్టర్. ఆయన కాంట్రాక్టర్. దాంతో ఎలాంటి టెండర్ ప్రకటన లేకుండానే జిల్లాలో వున్న ప్రైమరీ హెల్త్ సెంటర్లకు, అప్పర్ ప్రైమరీ హెల్త్ సెంటర్లకు రంగులు వేసే కాంట్రాక్టు ఇచ్చారు. ఆ కాంట్రాక్టర్ నాసిరకం రంగులు వేయించారు. ఇది పెద్దఎత్తున దుమారం రేగింది. నేరుగా తన భర్తకే కాంట్రాక్టు ఇచ్చిన సంగతి అందరికీ తెలియడంతో నిధులన్నీ సంబందిత హెల్త్ ఆఫీసర్ల అకౌంట్లో వేయించి, వారి ద్వారా తన భర్తకు బిల్లులు చెల్లించినట్లు లెక్కలు చూపారు. మొత్తంగా నిధులు గోల్ మాల్ చేశారు. కాజేశారు. వేసిన రంగులు వెలిసిపోయాయి. హెల్త్ సెంటర్లు వెలవెల బోతున్నాయి. నిధులు దారి మళ్లించడంలో ఆమెకు ఆమే సాటి అందుకే ఉద్యోగులు అంటుంటారు. అంతే కాకుండా కేంద్ర ప్రభుత్వం ఆదివాసీల వైద్యం కోసం సుమారు. 83లక్షల రూపాయలు నుంచి జిల్లాకు మంజూరయ్యాయి. వాటిని ఆదివాసీల వైద్యం కోసం ఉపయోగించాల్సిం దిపోయి, ఆ నిధులను పక్కదారి పట్టించి, కొన్ని బల్లలు, కుర్చీలు కొనుగోలు చేసి, నిధుల భోంచేశారు. ఖజానా ఖాళీ చేశారన్నది ప్రధానంగా వినిపిస్తున్న మాట.

### ఇక ఉద్యోగులంటే ఆమెకు ఎంత చిన్న చూపంటే మాటల్లో చెప్పలేం.

కింది స్థాయి ఉద్యోగులను నోటికొచ్చినట్లు తిడుతుందంటున్నారు. కులం పేరుతో దూషిస్తుందని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నోటికి ఎంత వస్తే అంత మాట్లాడుతుందని, పది మందిలో పరువు పోయేలా మాట్లాడుతుందని కన్నీటి పర్యంతమౌతున్నారు. కుల దురహంకారంతో ఆది వాసీ ఉద్యోగులను పురుగుల కన్నా హీనంగా చూస్తారని అంటున్నారు. గత ప్రభుత్వంలో ఓ ఇద్దరు పెద్దలు ఆమెకు ఆశీస్సులు వుండడంతో ఆమె డిప్యూటేషన్ మీద భద్రాద్రి జిల్లాకు వచ్చింది. డిప్యూటేషన్ అన్నది కేవలం ఒక్క ఏడాది కాలం వరకే వుంటుంది. తర్వాత డిప్యూటేషన్ కొనసాగించడానికి నిబంధులు ఒప్పుకోవు. కాని పాలక పెద్దల పుణ్యమా? అని నిబంధనలు కూడా బేకాతరు చేస్తూ ఆమెకు డిప్యూటేషన్ పొడిగిస్తూ వస్తున్నారు. కొత్త ప్రభుత్వంలో కూడా ఓ ఇద్దరు అండదండలతోనే ఇంకా ఆ కుర్చీలో కొనసాగుతున్నారన్న ఆరోపణలున్నాయి. ఓ నలుగురు ఉద్యోగులను రింగ్‌గా మార్చి వారి చేత నిధుల దుర్వినియోగం పనులు పురమాయిస్తుందని అంటున్నారు. ఆ రింగ్‌లో వున్న ఓ ఉద్యోగి కారుణ్య నియామకంలో ఆమె ఆశీస్సులతో చేరారు. తప్పుడు దృవపత్రాలతో ఉద్యోగం పొందినట్లు తెలుస్తోంది. ఆమె కనుసన్నల్లో పనిచేసే ఆ ఉద్యోగులు కూడా లక్షలాది రూపాయల దుర్వియోగంలో పాలు పంచుకుంటున్నారని విమర్శలున్నాయి. వైద్య శాఖ నుంచి అందే నిధులన్నింటికీ దారి మళ్లించడమో, దుర్వినియోగం చేయడమో చేసి పేదలకు వైద్యం కూడా దూరం చేస్తున్నారనేది వారిపై వున్న ప్రధాన ఆరోపణ. ప్రైవేటు ఆసుపత్రులకు మేలు చేసే విధంగా ప్రభుత్వ వైద్యాన్ని ప్రజలకు దూరం చేస్తూ, ఆసుపత్రుల అభివృద్ధి నిధులు కాజేస్తున్నారన్న ఆరోపణలు అనేకం వున్నాయి. డిప్యూటేషన్ విషయంలోనూ ఆమె రూ.15 లక్షలు సమర్పించుకొని వచ్చిందనేది అందరూ చెప్పుకుంటున్న మాట. మరి కొత్త ప్రభుత్వం వచ్చింది. వైద్య శాఖక కళంకం తెస్తున్న ఇలాంటి వారి పట్ల కఠినంగా వుండాల్సిన అసవరం వుంది. అదేంటో గాని ఈ మధ్య అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్నవారిలో మహిళలలే ఎక్కువగా వుంటున్నారు. ఇది నిజంగా బాధాకరం. మహిళలు ఉన్నత స్థానాలలో వుంటే, అవినీతికి ఆస్కారం వుండదన్న నమ్మకం సమాజంలో వుండేది. అందుకు భిన్నంగా వెలుగు చూస్తున్న వాస్తవాలలో మహిళా అధికారులే కనిపించడం గమనార్హం. అన్ని శాఖల్లో ఇలాంటి వారు కొంత మంది వుండడం మూలంగా మొత్తం మహిళా ఉద్యోగ వ్యవస్థకే మచ్చ తెస్తున్నారు. వైద్య వ్యవస్థలో మహిళా ఉద్యోగులుంటే ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయని అనుకుంటాం. ఉన్నత స్థానాల్లో వుంటే అవినీతికి ఆస్కారం వుండదనుకుంటాం. కాని కొంత మంది ఇలాంటి ఉద్యోగుల మూలంగా మహిళా ఉద్యోగులు తలెత్తుకోలేకపోతున్నారు. వైద్య శాఖలో వుండే మహిళా వైద్యులను అమ్మగా కొలుస్తాం. ప్రజల సమస్యలను ఓపికగా వింటారని ఆశిస్తాం. మెరుగైన వైద్యం ఆశిస్తాం. కాని వైద్యం మానేసి, ప్రజలకు సేవ చేయడం వదిలేసి, విధులను పక్కన పెడేసి, నిధుల వ్యవహారం మాత్రమే చూసుకుంటున్నారు. వైద్యశాఖను నిర్వీర్యం చేస్తున్నారు. పేదలకు వైద్యం దూరం, భారం చేస్తున్నారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. అందుకే కొత్త ప్రభుత్వం ప్రక్షాళన మొదలుపెడితే భద్రాద్రి నుంచే మొదలు పెట్టాలని ప్రజలు కోరుతున్నారు. జిల్లా వైద్యాధికారి తిన్న సొమ్మంతా కక్కించాలని కోరుకుంటున్నారు. ఆమె అవినీతిపై దర్యాప్తు చేయించాలని ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

**Printed, Published & owned by Katta Raghavender Rao,** Printed at S.V. Offset Printers, H.No. 7-1-133/3, Opp.New Bus Stand, Laxmipuram,Hanamkonda, Warangal Urban-506001. Telangana State. & Published from, H.No 7-1-133/3. Opp New Bus Stand, Laxmipuram, Hanamkonda, Warangal Urban-506001. Telangana State.
**Editor : Katta Raghavender Rao, RNI No. AP TEL 2005/15537. E-mail :** netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999